


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

బుధవారం 3-06-2026 పేజీలు : 16


## కారు ఢీకొని వ్యక్తి మృతి..

కుకునూరుపల్లి, జూన్ 02,విజన్ ఆంధ్ర : కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం కొడకండ్ల సబ్ స్టేషన్ వద్ద చోటుచేసుకుంది.. అచ్చంగారి భాస్కర్ తండ్రి శ్రీనివాస్ వయస్సు 28సంవత్సరాలు..మంగళవారం కొడకండ్ల సబ్ స్టేషన్ వద్ద రోడ్డు దాతుతుండగ గుర్తు తెలియని కారు ఢీ



కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు అంబులెన్సు, పోలీసులకు సమాచారం అందించగ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు

### హుస్నాబాద్ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మంత్రి పొన్నం రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



15 పేజీలో...

## త్యాగాల పునాదులపై నిర్మించబడిన తెలంగాణ నేడు ప్రగతి శిఖరాలను అధిరోహిస్తోంది

### - పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



10 పేజీలో...

## తాలిపేరు వాగులో విషాదం

### - చేపల వేటకు వెళ్లి తండ్రీకొడుకుల మృతి

చర్ల, జూన్ 2 (విజన్ ఆంధ్ర): అది ఒక సాధారణ మంగళవారం ఉదయం ఊరంతా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందడి వాతావరణం, రోజులాగే ఆ తండ్రీకొడుకులు జీవనోపాధి కోసం కాసేపు సరదాగా చేపల వేటకు వెళ్లారు కానీ, అదే వారి చివరి ప్రయాణం అవుతుందని ఆ కుటుంబం ఊహించలేదు, చర్ల మండలంలోని మొగళ్లపల్లి గ్రామానికి చెందిన తండ్రీకొడుకులు ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది, ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కళ్లెదుటే లేరనే సత్యాన్ని జీర్ణించుకోలేక ఆ గ్రామం మొత్తం కన్నీరుమున్నీరవుతోంది.





## పెద్దశంకరంపేటలో ఎరువుల దుకాణాలపై సంయుక్త తనిఖీలు..

14 పేజీలో...

## ప్రజా ఉద్యమలతోనే తెలంగాణ ఆవిర్భావం భారత రాజ్యాంగం ద్వారా సాధించుకున్న తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ మంత్రి వివేక్



8 లో...

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల పాల్గొన్న ఉన్నత విద్యామండలి చైర్మన్



9 పేజీలో...

## సిద్ధిపేట జిల్లా డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పొన్నం



7 పేజీలో...

# చౌటకూర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చౌటకూర్, జూన్ 02 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని చౌటకూర్ మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పశుసంవర్ధక శాఖ కార్యాలయం, ఆయుర్వేద మరియు ఆయుష్ భారత్ ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర ప్రభుత్వ సంస్థల వద్ద వేరు వేరుగా జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. చౌటకూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సర్పంచ్ రామ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల సేవలను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఆర్ఐ ప్రమోద్ కుమార్, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ రామ్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సందీప్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం



మాడుగుల, జూన్ 2, (విజన్ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని బీఆర్ఎస్ పార్టీ మాడుగుల మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మాడుగుల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేశారు. టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమాలు చేస్తామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందినదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క ఆమెను కూడా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎప్పటికప్పుడు టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేస్తుందని గుర్తు చేశారు. కెసిఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని అన్నారు. వచ్చేది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి శాంతిభద్రతలే పునాది

**- రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జీడిమెట్ల పోలీసులు ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు పురస్కారాలు**

**- పోలీసు సంక్షేమంలోనూ ముందుంటా మన ఇన్‌స్పెక్టర్ మల్లేష్**



జీడిమెట్ల, జూన్ 2 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతంతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది రాష్ట్ర ఆవిర్భావ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, ఎన్నో ఉద్యమాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పెరుగుతున్న సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు ఆకర్షించాలంటే శాంతిభద్రతలు అత్యుత్తమ స్థాయిలో ఉండాలని, ఆ లక్ష్య సాధనలో హోంగార్డుల నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన తొమ్మిది మంది పోలీసు సిబ్బందికి నగదు పురస్కారాలు అందజేసి అభినందించారు. అలాగే పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, స్టేషన్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి భారతీయ పాస్‌పోర్ట్‌ల కోసం దరఖాస్తు చేయించి, వాటిని అందేలా చర్యలు తీసుకోవడం విశేషమని తెలిపారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఒక కుటుంబంలా, జట్టుగా పనిచేస్తూ సమాజ సేవలో ముందంజలో కొనసాగుతోందని ఇన్‌స్పెక్టర్ మల్లేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. చివరగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలను ప్రజలకు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

# జాతీయ పతాకావిష్కరణతో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహణ**

**రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని జోనల్ కమిషనర్ పీకేష్ కుమార్ ఐఏఎస్ సిబ్బందికి సూచన**

కుత్బుల్లాపూర్, జూన్ 2 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్ జోనల్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్-55 డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, జోనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జీడిమెట్ల సర్కిల్-55 ఉద్యోగులు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విశిష్టతను గుర్తుచేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశభక్తి, రాష్ట్రాభిమాన వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపాయి.

# జాతీయ పతాక గౌరవానికి భంగం కలిగిందా..?

**- ఘటనపై విచారణ జరపాలి: నల్ల జయశంకర్ గౌడ్**

**- కుత్బుల్లాపూర్‌లో జాతీయ పతాకం స్తంభంపైనే పార్టీ జెండా ఎగురవేశారంటూ ఆరోపణ**

**- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



పేట్ బషీరాబాద్, జూన్ 2 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అయోధ్య నగర్ ఎక్స్ రోడ్ వద్ద జరిగిన ఘటనపై మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నల్ల జయశంకర్ గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదే స్తంభానికి బీఆర్ఎస్ పార్టీ జెండాను కూడా ఎగురవేశారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ పతాకం ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, దేశ సమైక్యత, సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాంటి జాతీయ పతాకంతో పాటు ఒకే స్తంభంపై రాజకీయ పార్టీ జెండాను ఎగురవేయడం సముచితమేనా అనే ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతోందని అన్నారు. భారత జాతీయ పతాక నియమావళి--2002 ప్రకారం జాతీయ పతాకానికి ప్రత్యేక గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జయశంకర్ గౌడ్ పేర్కొన్నారు. జాతీయ పతాకంతో సమానంగా లేదా అదే స్తంభంపై పార్టీ జెండాను ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధమా కాదా అనే అంశంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిబంధనల ఉల్లంఘన జరిగి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జాతీయ పతాక గౌరవం విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

అదేవిధంగా, ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మరియు స్థానిక కార్యకర్తలు ప్రజలకు వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దేశం ముందు పార్టీలు ద్వితీయమని, జాతీయ పతాక గౌరవ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని ఆయన అన్నారు.

## డెడ్ స్టోరేజ్‌కు చేరిన సింగూరు జలాశయం

- హైదరాబాద్ తాగునీటి సరఫరాకు సవాల్
- గ్రావిటీ ద్వారా జాక్‌వెల్‌కు చేరని నీరు..
పంపింగ్ ఏర్పాట్లపై మెట్రో వాటర్‌వర్క్స్ దృష్టి
- 17 మోటార్ల ఏర్పాటు నిర్ణయం
- వారం రోజులుగా కొనసాగుతున్న పనులు
- ప్రస్తుతం సింగూరులో 5.374 టీఎంసీల నీటి నిల్వలు



చౌటకూర్ జూన్ 02 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీటిని అందించే ప్రధాన వనరుల్లో ఒకటైన సింగూరు జలాశయం డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకోవడంతో నీటి సరఫరాపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జలాశయంలో నీటిమట్టం కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో గ్రావిటీ ద్వారా జాక్‌వెల్‌కు నీరు చేరే పరిస్థితి లేకపోవడంతో మెట్రో వాటర్‌వర్క్స్ అధికారులు అత్యవసర చర్యలు చేపడుతున్నారు. సింగూరు ప్రాజెక్టు ఆనకట్టకు మరమ్మతులు చేపట్టేందుకు డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు జలాశయంలోని నీటిని దిగువనున్న మంజీరా జలాశయం, మనూర్ ఆనకట్టలకు విడుదల చేశారు. దీంతో ప్రస్తుతం సింగూరు జలాశయంలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గి డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకున్నాయి.

జంట నగరాలకు సింగూరు ప్రాజెక్టు ద్వారా ఫేజ్-3, ఫేజ్-4 పథకాల కింద తాగునీరు సరఫరా అవుతోంది. అయితే నీటిమట్టం తగ్గిపోవడంతో గ్రావిటీ ద్వారా నీరు జాక్‌వెల్‌కు చేరకపోవడం పెద్ద సవాల్‌గా మారింది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు డెడ్ స్టోరేజ్‌లో ఉన్న నీటిని పంపింగ్ ద్వారా జాక్‌వెల్‌కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇందుకోసం జలాశయంలో ప్రత్యేకంగా 17 మోటార్లను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. జలాశయం లోతట్టు ప్రాంతం నుంచి జాక్‌వెల్ వరకు నీటిని పంపింగ్ చేయడానికి అవసరమైన పైపులైన్, విద్యుత్ సదుపాయాల ఏర్పాట్ల పనులు గత వారం రోజులుగా కొనసాగుతున్నాయి.

ప్రస్తుతం సింగూరు జలాశయంలో 5.374 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నట్లు అధికారిక సమాచారం. భవిష్యత్తులో నీటిమట్టం మరింత తగ్గినా హైదరాబాద్ నగరానికి తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలను మెట్రో వాటర్‌వర్క్స్ అధికారులు వేగవంతం చేశారు.
మరమ్మతుల పనులు పూర్తయ్యే వరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో జంట నగరాలకు తాగునీటి సరఫరా కొనసాగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పాత్ర చిరస్మరణీయం

**రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
**తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, జూన్ 2 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ కీలకంగా వ్యవహరించిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సామాజిక న్యాయం సాధన కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహిస్తూ తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ జయహో నినాదాలతో పార్టీ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది.

# తెలంగాణ ఆవిర్భావం ప్రజా పోరాటాల ఫలితం

**- అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి**
**- తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పిలుపు**



కుత్బుల్లాపూర్, జూన్ 2 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 283వ డివిజన్ గురుమూర్తినగర్‌తో పాటు హెచ్ఎంటీ (ఎమ్) కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక దశాబ్దాల పాటు సాగిన ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాల చరిత్ర ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలను గుర్తించిన అప్పటి యూపీఏ ప్రభుత్వం, నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గం సుగమమైందని అన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను, త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కేశవ్, శ్రీశైలం, శ్రీనివాస్ నాయక్‌తో పాటు 281, 283 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి అవసరం

**కార్మికుల ఐక్యతే హక్కుల సాధనకు బలమైన ఆయుధం**
**తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి భరత్ సింహా రెడ్డి**



కుత్బుల్లాపూర్, మే 2 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం, సంబంధిత శాఖల దృష్టికి అంశాలను తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు, సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు ఐక్యత బలోపేతంపై అవగాహన సమావేశం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131వ డివిజన్ పద్మానగర్ ఫేజ్-2లోని తెలుగు తల్లి విగ్రహం సమీపంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భరత్ సింహా రెడ్డి మాట్లాడుతూ, నిర్మాణ రంగంలో శ్రమిస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, పెన్షన్, పిల్లల విద్యా సహాయం వంటి సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కార్మికుడికి అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో యూనియన్ నాయకులు మరింత చొరవ చూపాలని సూచించారు. కార్మికులు సంఘటితంగా ఉంటేనే తమ హక్కులను సమర్థవంతంగా సాధించగలరని, ఐక్యతే వారి బలమైన ఆయుధమని ఆయన అన్నారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సంక్షేమ పథకాల అమలులో జాప్యం, ఉపాధి భద్రత లోపం, కార్మిక సంక్షేమ బోర్డు సేవల మెరుగుదల అవసరం వంటి అంశాలను ప్రస్తావించారు. పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మిక ప్రతినిధులు, భవన నిర్మాణ కార్మికులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఉద్యోగులూ రిటైర్మెంట్ ప్రయోజనాలకు అర్హులే ! వారికి కూడా పింఛను ఇవ్వాలి : సుప్రీం

అక్కన్నపేట జూన్ 2 విజన్ ఆంధ్ర : వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలకు సంబంధించి తాత్కాలిక, శాశ్వత ఉద్యోగులలో కొనసాగుతున్న తేడాలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఒకే రకమైన పని చేసే వారి మధ్య భేద భావం చూపవద్దని ప్రభుత్వానికి సూచించింది. తపాలా విభాగంలో కొన్ని దశాబ్దాలపాటు పని చేసి రిటైరైన తాత్కాలిక ఉద్యోగులకు పెన్షన్ ప్రయోజనా లను కల్పించబోమన్న పాట్నా హైకోర్టు తీర్పును పక్కనపెట్టింది. దీర్ఘకాలంపాటు పని చేసిన తాత్కా లిక ఉ ద్యోగులకైనా సామాజిక భద్రత, పెన్షన్ ప్రయో జనాల వంటి వాటిని నిరాకరించకూడదని ధర్మా సనం అభిప్రాయపడింది. ఈ కేసులో పిటిషన్ దారు లకు 3 నెలల్లో పదవీ విరమణ తాలూకు ఆర్థిక ప్రయోజనాలను అందజేయాలని, జాప్యం జరిగితే ఏడాదికి ఆరు శాతం వడ్డీ చొప్పున లెక్కించి ఇవ్వా లని ఆదేశాలు జారీ చేసింది.

## అధికార్లూ... మీకు జోహార్లు!

**- రిటైర్డ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి**

అక్కన్నపేట జూన్ 2 విజన్ ఆంధ్ర : సెల్యూట్ సార్! మన అధికారుల రాకెట్ వేగం చూస్తుంటే ముచ్చటేస్తోంది! హెల్త్ కార్డ్స్ ఇవ్వలేదు.. హాస్పిటల్స్ ఏవో తెలియదు.. రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగుల పరిస్థితి ఏంటో క్లారిటీ లేదు.. అసలు ఓపీ ఉంటుందో ఉండదో, మందులు ఇస్తారో ఇవ్వరో దేవుడికే తెలియాలి! కానీ, వీటన్నింటి కంటే దేశంలో అత్యంత అత్యవసరమైన, అర్జంటు పనొకటి ఉంది కదా? అదే... ఉద్యోగుల జీతాల్లోంచి, పెన్షనర్ల పెన్షన్లలోంచి 1.5% కోత పెట్టడం! సదుపాయాలు తర్వాత ఇవ్వచ్చు.. ముందు డబ్బులైతే కట్ చేద్దాం అనే అధికారుల దూరదృష్టికి జోహార్లు! కార్డు లేదు, ట్రీట్మెంట్ లేదు.. కానీ జీతంలో కోత మాత్రం పక్కా! ఇది "కథ లేదు.. స్క్రీన్ ప్లే లేదు.. కానీ సినిమా మాత్రం సూపర్ హిట్" అన్నట్టు ఉంది. సేవలు ఎలా ఉంటాయో, ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పరు. మన జేబులు కత్తిరించడంలో ఉన్న శ్రద్ధ, ఆ సేవలు అందించడంలో కూడా ఉంటే ఎంత బాగుండు?

## అమరవీరుల త్యాగాల ఫలమే తెలంగాణ..

– మర్పల్లి మండలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



మర్పల్లి, జూన్ 02 (విజన్ ఆంధ్ర):మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాల్లోని గ్రామ పంచాయతీ భవనాల వద్ద సర్పంచులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అమరుల త్యాగాలు, పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.మర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

అందోల్ జూన్ 2 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) అందోల్ నియోజకవర్గం వ్యాప్తంగా, గ్రామ పంచాయతీ, ఎంపీడీవో తహసీల్దార్ ఎంఈఓ పంచాయతీరాజ్ ఇరిగేషన్, స్థానిక పోలీస్ స్టేషన్, సీఐ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల బాలుర ఉన్నంత పాఠశాలలో అంగన్వాడి కేంద్రాల వద్ద వివిధ పార్టీల కార్యాలయాల వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

## గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

**- సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్**



జన్నారం, జూన్ 02 (విజన్ ఆంధ్ర) : గ్రామ అభి వృద్ధి, ప్రజల సంక్షేమమే నా ధ్యేయం అని పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు .తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా అందించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపరిధికి చెందిన కొత్తకొండ గంగధర్ అనే లబ్ధిదారుడు నిర్మించుకున్న ఇంటిని సోమవారం రోజున సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, అధికారులు లబ్ధిదారులతో కలసి గృహ ప్రవేశ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నిరుపేదల సొం తింటి కళను సాకారం చేయడానికి ప్రభుత్వం ఇంది రమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలుపుతూ నూతన గృహ ప్రవేశ లబ్ధిదారులకు ఆమె శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ ఉమర్ షరీఫ్, హౌసింగ్ జేఈ లైకత్ అలీ, ఉప సర్పంచ్ అప్పాల జలపతి, కార్యదర్శి రా హుల్, వార్డు సభ్యులు అంజన్న, ప్రవీణ్, మహేంద ర్, బిల్ కలెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం జూన్ 2(విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజు ,ఉప సర్పంచ్ దామర కావ్య ప్రభాకర్,వార్డు సభ్యులు, కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, వంగ సతీష్, బండారి మమత, కొమ్మరాజుల రేణుక, తాండ్ర భారత్, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్,నాజ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, జగ్గం ఆనంద్, నర్సింగ కిరణ్ ,బర్ల మైసయ్య, శివరాత్రి ఎల్లయ్య, మారబోయిన ఉప్పలయ్య, జగ్గం అశోక్, పేరబోయిన భారతి, గొంగోళ్ల రాజ్ కుమార్, కారోబార్ చెరుకు అజయ్, అంగన్వాడి, టీచర్స్, ఐకేపీ, ఆశ వర్కర్, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ, పార్టీ జెండాలు ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**- తెలంగాణ తల్లి, అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు**

దుండిగల్, జూన్ 2 (విజన్ ఆంధ్ర); మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం, అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. 14 ఏళ్ల ఉద్యమ పోరాటం, పదేళ్ల ప్రగతి పాలనతో తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, ఆస్తిత్వ



రక్షణ కోసం ప్రతి ఒక్కరూ తెలంగాణ సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యతిరేక శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని, తెలంగాణను కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు, విద్యార్థి విభాగం ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 131 వ డివిజన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరణ, ఉద్యమకారులకు సన్మానం**

**-- ఉత్సాహభరితంగా కార్యక్రమాలు**

కుత్బుల్లాపూర్, జూన్ 2 (విజన్ ఆంధ్ర); తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 131వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. రామకృష్ణ నగర్, బాల్ రెడ్డి నగర్ చౌరస్తా, పద్మనగర్ ఫేజ్–2లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దతో పాటు అంబేద్కర్ నగర్, సంజీవయ్య నగర్, వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ ఉద్యమకారులను శాలువాలతో సత్కరించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన 14 ఏళ్ల దీర్ఘ ఉద్యమాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర సాధన సాధ్యమైందని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, కిషోర్ చారి, సత్తిరెడ్డి, జలిగం రాకేష్, నజీర్, వడ్ల స్వామి, ఆంజనేయులు, రమణ, కొత్త నరసింహారెడ్డి, వెంకటేష్, అజయ్, దుర్గారెడ్డి, కనకయ్య, శ్యామ్, భాస్కర్ రెడ్డి, బాబురావు, నగేష్, జగదీష్, బాలరాజ్, మధుకర్ రెడ్డి, కుమార్, అర్చన సాయి, వనం శ్రీనివాస్, యాదగిరి, సంజీవరెడ్డి, కళ్లెం శ్రీనివాస్, బాలయ్య, రాజేశ్వరరావు, రంగనాయకులు, బొంబాయి శీను, గంగాధర్, వెంకటరెడ్డి, సదానంద్, రవి తదితరులు పాల్గొన్నారు. వేడుకలు సంపూర్ణ ప్రశాంత వాతావరణంలో, ప్రజల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిశాయి.





## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

అందోల్ జూన్ 02 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పథకాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పులశేషారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని, రాష్ట్ర ప్రజలందరూ ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, రాష్ట్ర పురోగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బసన్న గారి బలరాం, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ,డిసిసి కార్యదర్శి బాలకిషన్,డిసిసి కార్యదర్శి అంజాగౌడ్ ,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బేతయ్య, సర్పంచ్ శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ మహేష్, శేఖర్ పటేల్,సురేష్ గుప్త, కొంక శ్రీశైలం,ప్రభు, శ్రీకాంత్, అంజయ్య,రాజు, వెంకటేష్, పాపయ్య, బక్కయ్య, అంజయ్య పాల్గొన్నారు

## దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ సంక్షేమ పథకాలు

### -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 02, (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పేద ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో భవిషత్ ప్రణాళికలు రూపొందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. విద్యా, వైద్య, సాగు నీటి రంగాలకు పెద్ద పీట వేయడంతో పాటు మహిళా, రైతు, పేద వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రోత్సాహక బహుమతులు అందించిన దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి

దోమ,జూన్ 02(విజన్ ఆంధ్ర) : దోమ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో (గౌర్వార్ ప్రేరణ) ప్రథమ,(ఈడిగి వైశాలి) ద్వితీయ స్థానాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించిన దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి . మంగళవారం నాడు దోమ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ప్రోత్సాహక బహుమతులు అందించారు. పాఠశాలలో గత కొన్ని రోజుల క్రిందట జరిగిన సమావేశంలో పాఠశాలలో విద్యార్థి,విద్యార్థులు ఎవరైనా తమ ప్రతిభను చాటితే మొదటి బహుమతిగా పదివేయిలు, ద్వితీయ బహుమతి ఐదు వేయిల రూపాయలు ఇస్తానని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దోమ సర్పంచ్ శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికై ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. మన పాఠశాలలో 2018 తరువాత బాసరకు గౌర్వార్ ప్రేరణ ఎంపిక కావడం అభినందనీయమని, ఇందుకు కృషి చేసిన ప్రతి ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, తల్లితండ్రులకు ధన్యవాదాలు తెలిపారు ఈసందర్భంగా .ఎంపిడిఓ గ్యామా మాట్లాడుతూ



ఉపాధ్యాయుల, విద్యార్థుల సమిష్టి కృషి వల్లే నేడు జిల్లా స్థాయిలో దోమ పాఠశాల రెండవ స్థానంలో ఉందని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని సోలార్, ఒక మరుగుదొడ్డి కావాలని అడగగా సర్పంచ్ స్పందించి సమస్యలను పరిష్కరిస్తున్నాని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ త్యాగాల ఋణం తీర్చుకోవాలంటే ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలి

### - ఉద్యమకారుడు రవీందర్ ను సన్మానించిన గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్

షాద్ నగర్, విజన్ ఆంధ్రా జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాలు, ఆకాంక్షలు దాగి ఉన్నాయని, అలాంటి ఉద్యమకారులను గౌరవించి సత్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వెల్‌జర్ల గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా వెల్‌జర్ల గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాల మల్లేష్, ఉ ప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్‌తో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం అనేది ఒక ప్రాంతం మాత్రమే కాదని, అది కోట్లాది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు.ఉద్యమ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల సేవలను ఎప్పటికీ మరువలేమని చెప్పారు.తెలంగాణ ఉద్యమ చరిత్రను నేటి తరానికి తెలియజేయడం అత్యంత అవసరమని, యువత ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కేవలం సంబరాలకే పరిమితం



కాకుండా తెలంగాణ కోసం పోరాడిన వారిని గుర్తు చేసుకునే సందర్భమని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను సత్కరించడం సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు.ఈ సందర్భంగా సత్కారాలు అందుకున్న ఉద్యమకారులు తమ ఉద్యమ అనుభవాలను పంచుకుంటూ, తెలంగాణ సాధన వెనుక ఉన్న పోరాట గాథలను వివరించారు.తెలంగాణ కోసం పోరాడిన వారిని గుర్తించి గౌరవించడం ద్వారా వారి త్యాగాలకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం సభ్యులు , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వెల్‌జర్లలో తెలంగాణ సంబరం..

### - త్యాగాల స్ఫూర్తికి ఘన నివాళి

షాద్‌నగర్, విజన్ ఆంధ్ర జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఫరూఖ్‌నగర్ మండలంలోని వెల్‌జర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ ఆర్. బాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు, అనేక మంది అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, తెలంగాణ సాధన కోసం పోరాడిన వీరుల సేవలను తరతరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్న ఆయన, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతమవుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

అనంతరం గ్రామ ప్రజలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పంచుకున్న సర్పంచ్, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్, జీపీవో విష్ణు, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు వెంకటయ్య నాయక్, పవన్ ముదిరాజ్, రవి నాయక్, తుప్పరి రమేష్, తుప్పరి వనజ కుమార్, వడ్ల అనిత ఆచారి, దొడ్డి లక్ష్మి రవీందర్, వట్టెల ప్రవలిక మహేష్ యాదవ్, కావాలి లక్ష్మయ్య, లావణ్య దేవేందర్, చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్...

కుకునూరుపల్లి, జూన్ 02,విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాను తహసీల్దార్ సుజాత ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పోరాటాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆంకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మనోజ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జూనియర్ అసిస్టెంట్‌గా రవి యాదవ్‌కు ప్రశంసాపత్రం



మర్పల్లి, జూన్ 2 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మర్పల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రవి యాదవ్‌కు ఉత్తమ జూనియర్ అసిస్టెంట్‌గా ప్రశంసాపత్రం అందజేశారు. మంగళవారం వికారాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అధికారుల చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, క్రమశిక్షణ, ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురుషోత్తం, కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రవి కుమార్ యాదవ్‌ను అభినందించారు. సహోద్యోగులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అవార్డు అందుకోవడం పట్ల రవి యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకులు, పారిశుద్ధ్య కిట్ అందజేసిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం జూన్ 2 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ చేతుల మీదుగా నెల్లుట్ల గ్రామపంచాయతీలో పనిచేయుచున్న అందరికీ మల్టీ పర్పస్ సిబ్బందికి నూనెలు, గ్లౌజులు మరియు సబ్బులు సిబ్బందికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్గొన్న గ్రామపంచాయతీ కార్యదర్శి , నెల్లుట్ల గ్రామ ఉపసర్పంచ్ దామెర కావ్యప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్, వార్డ్ నెంబర్స్ కొయ్యడ అనిల్, వేల్పుల శోభారాణి, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, వంగ సతీష్, బందారి మమత, కొమ్మరాజుల రేణుక, తాండ్ర యాకూబ్ గ్రామస్తులు కొయ్యడ రామచంద్రం, కొయ్యడ రామలింగ,రాజ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, జగ్గం ఆనంద్, నర్సింగ కిరణ్, గొంగొల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాటానికి దక్కిన ప్రతిఫలం తెలంగాణ రాష్ట్రం

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 02, (విజన్ ఆంధ్ర) : అలుపెరుగని పోరాటానికి దక్కిన ప్రతిఫలం తెలంగాణ రాష్ట్రమని స్టేషన్ ఘన్‌పూర్ జూనియర్ సివిల్ జడ్జి శివలీల అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జడ్జి శివలీల, బార్ అసోసియేషన్స్ అధ్యక్షిడు కనకం రమేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, అమరవీరుల త్యాగాలతో తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజని అన్నారు. రాష్ట్ర సాధనలో ప్రజలందరు ఏకమై జై తెలంగాణ అంటూ ధర్నాలు రాస్తారోకోలు, నిరాహార దీక్షలు, రోడ్లపై మానవహారం, వంట వార్పు వంటి కార్యక్రమాలు మరిచిపోలేనివని తెలిపారు. నాటి తెలంగాణ ఉద్యమ రోజుల్లో న్యాయవాదుల పాత్ర గణనీయమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మునిగాల రవీందర్, షన్మ కుమారి, అమరోజు శ్రీనివాస్, గుర్రపు బాబు, మారపాక ప్రలక్ష్మణ్, శ్రీశైలం, తాదూరి వనిత, తాటికాయల అశోక్, గుర్రం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

### - గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్

టేక్మాల్ జూన్ 2: (విజన్ ఆంధ్ర) రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుసంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం కావడంలో ఈ అమరవీరుల పాత్ర వారి ఆశయాలకు అనుగుణంగా భావితరాలు నడుచుకోవడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి! అమరవీరుల త్యాగాలు వృధా కానివ్వం ఎంతోమంది వీరుల ప్రాణ త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏ ఈ ఓ ఇంద్రయ్య డా,, హనుమంతు అంగన్వాడీ టీచర్లు సరిత, ఇందిరా,సుశీల,వార్డు మెంబర్లు రాజు, వెంకట్ గౌడ్, అనిల్ గౌడ్, దుర్గయ్య, సతీష్, మహిపాల్, గ్రామ పెద్దలు లక్ష్మయ్య, జగదీశ్వర్ రెడ్డి, అడివయ్యా, అంజయ్య, రామ్ రెడ్డి, శ్రీనివాస్,వినోద్ గౌడ్, పి రాజు,రవి, వెంకయ్య, మొగులయ్య, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్

దమ్మపేట, జూన్ 02,( విజన్ ఆంధ్ర ) : దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరు తెలంగాణ తల్లి ఫోటోకు పూలు జల్లి నమస్కరించి జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. తదనంతరం మిఠాయిలు ఒకరొకరు తినిపించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. పాలకవర్గ సభ్యులు సిబ్బందికి స్వీట్ బాక్స్ లు పంచారు. తదనంతరం పాలక వర్గ సభ్యులు వివిధ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వై.యస్.ఆర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో రామ్ నరేష్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజేష్ కుమార్, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ తేజరాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ షఫీక్, అటవీ క్షేత్ర కార్యాలయంలో ఎఫ్ఎర్వో శ్రీను, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వాసం రాణి శ్రీను, వ్యవసాయ శాఖ, సొసైటీ కార్యాలయంలో ఎల్లిన రాఘవరావు, డీసీసీ బ్యాంక్‌లో రూపవతి, జీసీసీ కార్యాలయంలో బి.వెంకటేశ్వరరావు తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, నాయకులు పైడి వెంకటేశ్వరరావు, సోయం ప్రసాద్, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి యుగంధర్, గడ్డిపాటి సత్యం, దారా నాగేశ్వరరావు, మురహరి రఘు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, దారా రాము, రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బత్తుల సాయి, బద్దె వెంకటలీల ధర్మసోతు పద్మ, నరేష్, పూనెం పోలమ్మ, షేక్ గోరె, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, దాసరోజు రామారావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పానుగంటి సుబ్బారావు, పగడాల కృష్ణారావు, గట్ల సర్వేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వనమాల శ్రీనివాసరావు వసంత, కందుల వెంకటేశ్వరరావు, శంకరవర అయ్యప్ప, మళ్ళా చిన్నా , ఉల్వల రాములు, అన్నవరపు నాగేంద్రరావు, పగడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి

లింగాల గణపురం జూన్ 2 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగాల ఘనపురం మండలం కళ్లెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బండ శోభా చంద్రమౌళి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరే సంపత్ పాక్స్ చైర్మన్ బుసిగంపల ఉపేందర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఏఎంసి మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు జీడికల్ దేవస్థానం చైర్మన్ మూర్తి దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ జిల్లెల వెంకట్ రెడ్డి మబ్బు కరుణాకర్ వార్డ్ మెంబర్స్ మబ్బు సమ్మక్క మారపాక మనోహర్ కానుగంటి కవిత నాకీర్త కరుణాకర్ తాటిపాముల భాగ్యలక్ష్మి రాంబాబు మబ్బు క్రాంతి



కుమార్ మబ్బు కలమ్మ సత్తయ్య కొత్తపేట బాలమణి భాస్కర్ గ్రామ శాఖ అధ్యక్షులు మబ్బు కన్నయ్య లింగాల సంపత్ సీనియర్ నాయకులు జిల్లాల పాపిరెడ్డి కొల్లూరు మల్లయ్య తాటిపాముల రమేష్ నకిర్త మహేష్ ముగ్గు మేనయ్య సిరిగిరి రూబెన్ జూ లు కళ్యాణి పద్మ అనిత ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగిందిలి

## మర్పల్లి కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఖాన్

మర్పల్లి, జూన్ 02 (విజన్ ఆంధ్ర ): మర్పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎంపిక ప్రక్రియలో భాగంగా మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఖాన్ నియమితులయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎండి సలీం ఖాన్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మైనార్టీ సెల్ అధ్యక్ష పదవిని అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విస్తరణకు, బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, మైనార్టీ వర్గాలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేసే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని సలీం ఖాన్ స్పష్టం చేశారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ కొండబోయిన మమత సంపత్

లింగాల గణపురం జూన్ 2 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని జీడికల్ గ్రామంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు నవ్య, పృధ్వి, బాలమ్మ, ఎల్లమ్మ, వెంకట్ రెడ్డి, నర్సింగరావు, కిష్టమ్మ, కార్యదర్శి రాంబాబు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్లు, అమ్మ ఆదర్శ చైర్మన్ వరలక్ష్మి మరియు గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు...



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు కు కోటి రూపాయల బహుమతి ఇవ్వాలి

– తెలంగాణ ఉద్యమం కారుల సంఘము ఉస్మానియా యూనివర్సిటీ లో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో తెలంగాణ ఉద్యమం కారుల సంఘము ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మీసాల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లో ఎంతో మంది విద్యార్థి నాయకులు పని చేశారు అని వారిని గుర్తించి వారికి తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం పది మంది విద్యార్థి నాయకులకి కోటి రూపాయలు బహుమతి ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లు అమరులైన అమరుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వం ను కోరారు.

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమం లో క్రియాశీలకంగా పని విద్యార్థి ఉద్యమం నాయకులను గుర్తించి వారు కొంత నగదు ను బహుమతి ఇవ్వాలి అని వారు తెలిపారు. జూన్ 21 న జరిగే తెలంగాణ ఉద్యమం కారుల సమావేశం కార్యక్రమం ను పెద్ద ఎత్తున విద్యార్థులు, యువత, మేధావులు, ఉద్యమం కారులు అందరు కలిసి విజయవంతం చేయాలి అని వారు కోరారు

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునివ్వాలి

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### డాక్టర్ పిడమర్తి రవి

నేడు జహీరాబాద్ కు విచ్చేసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చి ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలం వెంటనే ఇయ్యాలని ఉద్యమకారులు ఏ రకంగా ఉద్యమించిన కూడా వారిని గుర్తించాలని ఉద్యమకారుల్లో ఉన్న కొన్ని రకాల సందేహాలను తీర్చినారు ఉద్యమకారులు కొంతమంది జైలుకు వెళ్లిన వారున్నారు కొంతమంది తరచుగా అరెస్టులకు గురైన వారు ఉన్నారు అలాంటి వారిని అందరిని కూడా గుర్తించి నియోజకవర్గాల వారీగా ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలం ను వెంటనే ఇవ్వాలని ఉద్యమకారుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడినారు ఈ సమావేశంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులు ఉపాధ్యాయులు రామచందర్ భీమ్ వంశీ రిటైర్డ్ తాసిల్దార్ గడ్డం జనార్ధన్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు పి.రాములు నేత ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి నారాయణరెడ్డి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మోహన్ టి ఎల్ ఎఫ్ నాయకులు దా.మదిరే సిద్దన్న న్యాయవాదికారదాసు పవన్ ఉపాధ్యాయులు సంజీవ్ గౌడ్ ఉపాధ్యాయులు జీవన్ ఉద్యమకారులు మహమ్మద్ ఇమ్రాన్ పేర్ల దశరి అరవింద్ బాలు ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు పద్మ రమేష్ మొదలగు ఉద్యమకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న మళ్లీ దశ ఉద్యమకారులు

విజన్ ఆంధ్ర హత్నూర : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో మళ్లీ దశ ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మళ్లీ దశ ఉద్యమకారులు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలు మళ్లీ దశ ఉద్యమకారుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సహకారం అయిందని వారు గుర్తు చేశారు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందినప్పుడే నిజమైన తెలంగాణ చిందిస్తుందని వారు పేర్కొన్నారు ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి ఇండ్ల స్థలాలు అదేవిధంగా పెన్షన్ ఇచ్చే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మళ్లీ దశ ఉద్యమకారులు చిన్న నరసింహులు బట్టు మారుతి రాజు బ్యాగరి మల్లేశం ఎండి జహీర్ ఏర్పుల రాజు బండగల నరసింహులు మన్నె మహేష్ కుమార్ లతోపాటు స్థానిక ఉద్యమకారులు ప్రజలు మరియు యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## మర్పల్లి కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఖాన్

మర్పల్లి, జూన్ 02 (విజన్ ఆంధ్ర ): మర్పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎంపిక ప్రక్రియలో భాగంగా మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఖాన్ నియమితులయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఈ నియామకం చేపట్టారు.

ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎండి సలీం ఖాన్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మైనార్టీ సెల్ అధ్యక్ష పదవిని అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విస్తరణకు, బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, మైనార్టీ వర్గాలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేసే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని సలీం ఖాన్ స్పష్టం చేశారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

అక్కన్నపేట జూన్ 2 విజన్ ఆంధ్ర : ఈరోజు అక్కన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు లిలిరామంచ మహేందర్ రెడ్డిలిలి గారి అధ్యక్షతన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఉద్యమకారులకు, రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు అశ్రునివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లిలికరుణాకంటి నరేష్‌లిలి, మండల ప్రధాన కార్యదర్శులు లిలిచెరుకు సంపత్, మడక రవికుమార్, ఈరుగుదిండ్ల రాజకుమార్, సునావత్ మోహన్ నాయక్‌లిలి, వార్డు సభ్యులు లిలిగిరవేణి అనూష చంటి, కొండ్ల సంజీవరెడ్డిలిలి, మాజీ ఉప సర్పంచ్ లిలివేముల ప్రసాద్‌లిలి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డీఆర్డీఓ ఆధ్వర్యంలో

## మహిళలకు బ్యాంకు రుణాలు

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్వయం సహాయ బృందాల మహిళలకు బ్యాంకు అనుసంధానం ద్వారా రూ.50.80 కోట్లు చెక్కు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ డీఆర్డీఓ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సంస్థకు వరి సేకరణ కమిషన్ రూ.16.61 కోట్లు చెక్కు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ డీఆర్డీఓ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అటఎం 60 వేల రూపాయలు (మరణించిన జీపీ mpws) కార్మికుల కుటుంబాలకు చెక్కులు అందజేసరు బీసీడీఓ ఆధ్వర్యంలో 200 మంది గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



# సిద్దిపేట జిల్లా డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు విచ్చేసిన అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, పుర ప్రముఖులకు, అధికారులకు, అనధికారులకు, మీడియా ప్రతినిధులకు, కార్మిక, కర్షక, విద్యార్థిని, విద్యార్థులకు నా హృదయపూర్వక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదు, అది కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక."

"త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ, నేడు అభివృద్ధి మరియు సంక్షేమానికి చిరునామాగా నిలిచింది."

దాశరథి కృష్ణమాచార్యులు చెప్పినట్లుగా "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" --- ఆ వీణ నేడు అభివృద్ధి రాగాలు పలుకుతోంది..

కాళోజీ నారాయణరావు కలలు కన్న ప్రజల తెలంగాణను ప్రజా పాలన ప్రభుత్వంలో మరింత సమానత్వంతో, మరింత ప్రగతితో ముందుకు తీసుకెళ్తున్నాం.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వారు సద్వినియోగం చేసుకునేలా గ్రామ స్థాయి వరకు అవగాహన కల్పించడం లక్ష్యంగా "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" పేరుతో 06 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోంది.

ఈ సందర్భంగా 99 రోజుల 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యాచరణలో భాగంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, చేపట్టిన చర్యలు మరియు సాధించిన ప్రగతిని మీ ముందుంచుతున్నాను.

పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత మరియు పెండింగ్ ఫైళ్ల పరిష్కార కార్యక్రమంలో 3,506 కార్యాలయాలను శుభ్రపరిచి, అనేక పెండింగ్ ఫైళ్లు పరిష్కరించబడినవి.

వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులు (స్పెషలిస్ట్ డాక్టర్లు) ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాలలో వైద్య శిబిరాలు నిర్వహించబడినవి.

రైతు వారోత్సవాల సందర్భంగా మే 4--9 వరకు నిర్వహించి మట్టి జీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి, 1,835 వ్యాధులకు ఈ పథకాన్ని విస్తరించగా జిల్లాలో 09 డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు 166 కోట్ల వ్యయంతో 61,094 మంది పేదలకు శస్త్రచికిత్సలు చేసి వైద్య సేవలు అందించబడినవి.

జిల్లాలో 10,898 ఇందిరమ్మ ఇండ్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేయగా, 10,113 ఇండ్లు ప్రారంభించబడ్డాయి.

ఇప్పటి వరకు వివిధ దశలలో ఉన్న ఇండ్లకు 238.65 కోట్ల నిదులు చెల్లించబడినవి. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,79,883 మంది లబ్దిదారులకు రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందించబడుతుంది.

ఇప్పటివరకు 7,53,962 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి, రూ.22.82 కోట్ల రూపాయల సబ్సిడీ నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయబడింది. గృహజ్యోతి పథకం కింద ఆహార భద్రత కార్డు ఉండి 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్ వినియోగ...

## రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టే బాధ్యత యువతదే : కళాశాల ప్రిన్సిపల్ డా. కాంచనలత



చేవెళ్ల, జూన్ 02 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టే బాధ్యత యువతపై ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కాంచనలత పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపనతో వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ సాధన వెనుక ఉన్న చారిత్రక పోరాటాన్ని స్మరించుకుని ఉద్యమ అమరవీరుల త్యాగాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు విద్యలో రాణిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు, అధ్యాపకులు డా. ఎం.ఎ. మాలిక్, డా. ఎన్. విజయలక్ష్మి, జి. మహేందర్ గౌడ్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో తెలంగాణ జట్ల ఘన విజయం

విజన్ ఆంధ్ర(02)హైదరాబాద్ : బాపట్లలో జరిగిన 44వ జూనియర్ నేషనల్ పోటీల్లో బాలుర జట్టు రన్నరప్ గా నిలిచింది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో మే 29 నుంచి 31 వరకు నిర్వహించిన 44వ జూనియర్ నేషనల్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో తెలంగాణ రాష్ట్ర జట్లు విశేష ప్రతిభ కనబరిచి. జాతీయ స్థాయిలో సత్తా చాటాయి, తెలంగాణ బాలుర జట్టు అద్భుత ఆట తీరుతో రన్నరప్‌గా నిలిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోగా, బాలికల జట్టు నాల్గవ స్థానాన్ని సాధించింది, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న జట్ల మధ్య జరిగిన ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుక వచ్చారు, ఈసందర్భంగా తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం.సోమశేఖర్ క్రీడాకారులను అభినందించారు, జాతీయ స్థాయిలో రాష్ట్ర కీర్తిని చాటిన బాలుర బాలికల క్రీడా కారులను ప్రశంసించిన ఆయన, జట్లను సమర్థ వంతంగా తీర్చిదిద్దిన రాష్ట్ర కోచ్‌లు క్రాంతి, అక్బర్, జ్యోతి, నాగరాజు, చాంద్ పాషా, నవనీత్ సేవలను కొనియాడారు, వారి కృషివల్లే ఈ విజయాలు సాధ్య మయ్యాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ షూటింగ్ బాల్ జట్లు మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించి, రాష్ట్రానికి మరింత గౌరవం తీసుక రావాలని ఆకాంక్షిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు

## మర్పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అంతుగారి మధుసూదన్ రెడ్డి



మర్పల్లి జూన్ 02 (విజన్ ఆంధ్ర):మర్పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎంపిక ప్రక్రియలో భాగంగా గ్రామ అధ్యక్షుడిగా అంతుగారి మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంతుగారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గ్రామ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముంబైలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

### కేకే కమిటీ ముంబైకర్లను సొంతం చేసుకోవాలి



నీళ్లు, నిధులు, నియామాలు, ఆత్మగౌరవం ప్రధాన ఎజెండాగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు, మరెన్నో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కొట్లాడి తెచ్చిన మన తెలంగాణ రాష్ట్రం. దానిపట్ల తమకు అభిమానముంది. ఎందుకంటే ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముంబైకర్ల పాత్ర కూడా ప్రధానంగా ఉందని, కేకే కమిటీ వారు ముంబైకర్లను సొంతం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ముంబై కురుమ సంఘం- ఖార్ బాంద్రా అధ్యక్షుడు జూకంటి రామచందర్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఖార్ నాకా వద్ద తెలంగాణ అవతరణ 12వ వార్షికోత్సవం జరిపారు. ఎంటిబిఎఫ్ నేత నారపాక లక్ష్మణ్ మహారాజ్ మాట్లాడుతూ నవీముంబై, భివండి, ముంబైలోని నిరాశ్రైన ఉద్యమకారులకు దక్కవల్సిన గౌరవం, వాటా, గుర్తింపు ఇవ్వాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఉత్సవంలో కురుమ సంఘం నాయకులు బోరెల్లి సిద్దులు, మలగ వెంకటేష్, బడికె మహేశ్, బంటు శ్రీను, మరాఠీ వెంకటేష్, పట్టిపెల్లి సత్యం, కె.యాదగిరి, కె.కృష్ణ, గవ్వల శ్రీనివాస్, చింత సోమయ్య, డి.సోమయ్య, ఉత్తమ్ యాదగిరి, గవ్వల సత్తయ్య, దొడ్డి నర్సింహ, శాల నర్సయ్య, పి.వెంకన్న, ఎం.సిద్దులు, పల్లి భాస్కర్, కార్మిక నేత రమేష్ చౌవల్, కేశపగా రాంచందర్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

### గ్రామ సభలు వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలి: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 2, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు ఏర్పాట్లతో పాటు, పర్యావరణ వారోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన పర్యావరణ అవగాహన కార్యక్రమాలను సమీక్షించారు.
కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 4, 6, 8 మరియు 10 తేదీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. పాలన, అభివృద్ధి ప్రజల భాగస్వామ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ సభలను సమర్థవంతమైన వేదికగా ఉపయోగించాలని సూచించారు.
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ స్ ఐ ర్,కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఎన్నికల జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.
అలాగే, పంటల వైవిధ్యీకరణ గురించి రైతులకు అవగాహన కల్పించి, స్థిరమైన లాభదాయకమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా ప్రోత్సహించాలని సూచించారు. వర్షాకాల సన్నద్ధత చర్యలు, వర్షాకాలానికి ముందు వర్షాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.
పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, నీరు నిల్వ ఉండకుండా నివారణ చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంతో పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించి, పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణలో సమాజం చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.
గ్రామ సభలు, వార్డు సభల ద్వారా చేపట్టే కార్యక్రమాలు, ఇప్పటికే 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద అమలవుతున్న థీమాటిక్ వారాల కార్యక్రమాలకు అదనంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా ప్రజల భాగస్వామ్యం గరిష్ఠ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
సమాజ భాగస్వామ్యం ప్రాముఖ్యతను నొక్కిచెప్పుతూ, గ్రామ సభలు వార్డు సభల నిర్వహణలో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంఘ నాయకులు ఇతర భాగస్వాములను చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు , అవగాహన ప్రచారాలు ప్రతి ఇంటికీ చేరేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.

## ప్రజా ఉద్యమలతోనే తెలంగాణ ఆవిర్భావం భారత రాజ్యాంగం ద్వారా సాధించుకున్న తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ మంత్రి వివేక్

చిన్న శంకరంపేట్ ఆర్ (విజన్ ఆంధ్ర )2:మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరులకు ఘనంగా జిల్లాఇన్చార్జిమంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ , జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ,తూప్రాన్ డిఎస్పి, తాహాసిల్దార్, ఎంపీడీవో, ఆయా గ్రామాల సర్పంచులు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామిమాట్లాడుతూ ప్రజల ఉద్యమం,అమరుల త్యాగం వల్ల తెలంగాణ రాష్ట్రంసిద్ధించిందన్నారు.
తెలంగాణ కోసం పోరాటంచేస్తేచాలామంది అపహాస్యంచేశారని,అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ కోసం మద్దతుపలికాయన్నారు.
వాయిస్ ఓటు తో తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిందనీ,
తెలంగాణ ఉద్యమంలో త్యాగం చేసిన 300 మందికి లక్ష రూపాయల చొప్పునఅందించామన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ముందు చూపు వల్ల తెలంగాణ వచ్చిందని గుర్తుచేశారు. విద్య ,వైద్యం కోసం ప్రభుత్వం చొరవచూపుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనీ పేర్కొన్నారు. నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు నెలకొల్పి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.
గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల పేరిట కాలయాపన చేసిందన్నారు.
గతం కంటే 30 శాతం ధాన్యం అదనంగా కొనుగోలు చేశామన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో మాలతి ఎంపీడీవో దామోదర్ ఎస్సై మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ నాయక్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి శంకరంపేట స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ మాజీ మండల అధ్యక్షులు సామ సత్యనారాయణ శంభుని రాజు ఆకుల నవీన్ ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఎగరవేస్తున్న పెంట్లవెల్లి తాసిల్దార్ జి, భాస్కర్**

**- అమరుల త్యాగానికి నిదర్శనం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం**

కొల్లాపూర్ జూన్ 2 : (విజన్ ఆంధ్ర) : భారత దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు జూన్ 2 వ తేదీ అని ఈరోజు ఒక చరిత్ర సృష్టి రోజు అని, ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా రాష్ట్ర ప్రజలు జరుపుకుంటారు అని పెంట్లవెల్లి మండల తాసిల్దార్ జి ,భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
2026 వ సంవత్సరం తో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి జూన్ 2 నాటికి 12 సంవత్సరాలు పూర్తయిందని (ఒక పుష్కర కాలం),2014 జూన్ 2న అధికారికంగా భారతదేశంలో 28వ (లేదా 29వ) రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది అని.ఇది తెలంగాణ అమరుల త్యాగానికి నిదర్శనమని, రాష్ట్ర ప్రజల శ్రమ, త్యాగాలకు గుర్తు తొలిదశ ఉద్యమం (1969) నుండి మలిదశ ఉద్యమం వరకు సకలజనులు కలిసి పోరాడి స్వరాష్ట్రం సాధించుకున్నామన్నారు. అలాగే కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రభుత్వ కార్యాలయం ముందు ప్రభుత్వ అధికారులు జెండాను ఆవిష్కరించి అమరవీరులను స్మరించుకుంటూ జెండాకు వందనం చేశారు. ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు పోలీసులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# అనుమతులతోనే కట్టడాలు చేపట్టాం - భుజంగారావు

అనంతపురం టౌన్ జూన్ 2 ( విజన్ ఆంధ్ర ): తాము చేపట్టే ప్రతి నిర్మాణాలు అన్ని ప్రభుత్వ అనుమతులతోనే చేపట్టామని ఇందులో ఎక్కడ నిబంధనలను ఉల్లంగించలేదని ప్రముఖ బిల్డర్ భుజంగారావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాము అనంత నగరంలో పదుల సంఖ్యలో నిర్మాణాలను చేపట్టామని అప్పుడైనా ఇప్పుడు ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణలైన నగరపాలక సంస్థకు సంబంధించి టౌన్ ప్లానింగ్ నుంచి పూర్తి అనుమతులు తీసుకున్నామని నిబంధనలకు విరుద్దంగా ఎక్కడ వ్యవహరించలేదని కాంట్రాక్టర్ స్పష్టం చేసారు.

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 2,(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సమీకృత కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిధిగా ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లతో కలిసి డా.కె.కేశవరావు పోలీసు గౌవర వందనాన్ని స్వీక

ఈ సందర్భంగా గౌ.డా.కె.కేశవరావు మాట్లాడుతూ, జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను, వాటి పురోగతిని సందేశం ద్వారా వివరించారు.

జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన పేర్నొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని మన దేశంలోనే కాక, ప్రపంచ స్థాయిలో నెంబర్ వన్ గా నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించటం జరుగుతుందన్నారు. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని, రాష్ట్రాన్ని వర్గికరించుకుని వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయరంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా ఎదగడానికి ప్రణాళికలు రూపొందిశీచటం జరిగింది.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన ముగ్గురి కుటుంబ సభ్యులను శాలువా, బోకే ల తో సన్మానించారు. అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నాము వద్ద పూల గుచ్ఛాలతో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కీసర ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి లు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో డిఆర్ ఓ మాలతి, ఇంచార్జీ మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ సుజాత, వ్యవసాయ శాఖ చంద్రకళ, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి, డియస్ ఓ శ్రీనివాసరెడ్డి డిఆర్డిఓ సాంబశివరావు, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, డిటిఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్లోన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల పాల్గొన్న ఉన్నత విద్యామండలి చైర్మన్

విజన్ ఆంధ్ర(02)హైదరాబాద్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రసంగించారు, ఉన్నత విద్యా రంగంలో సమ్మిళిత అభివృద్ధి సాధనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ఉ న్నత విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపడు తున్నామని, అండర్ గ్రాడ్యుయేట్ పాఠ్య ప్రణాళికల సంస్కరణలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాల రూపకల్పన, పరిశ్రమ విద్యాసంస్థల భాగస్వామ్య బలోపేతం, నైపుణ్యాధారిత విద్య, డిజిటల్ అభ్యాసం, పరిశోధన మరియు ఆవిష్కరణల ప్రోత్సాహంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు, టిఏఎఫ్ఆర్సి చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ ఎ. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో తన భాగస్వామ్యాన్ని గుర్తు చేసుకుని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాన్ని స్మరించుకున్నారు, వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఉన్నత విద్యా మండలి పాత్రను వివరించారు, తెలంగాణ ఉద్యమంలో సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం విశేషమని పేర్కొన్నారు, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల చురుకైన భాగ స్వామ్యాన్ని ప్రత్యక్షంగా చూసిన అనుభవాలను పంచుకున్నారు, అనంతరం వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్-× ఇటికాల పురుషోత్తం, తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ చైర్మన్ ఎ.గోపాల్ రెడ్డి, ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 2,(విజన్ ఆంధ్ర ప్రతినిధి):
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సమీకృత కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిధిగా ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లతో కలిసి డా.కె.కేశవరావు పోలీసు గౌవర వందనాన్ని స్వీక

ఈ సందర్భంగా గౌ.డా.కె.కేశవరావు మాట్లాడుతూ, జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను, వాటి పురోగతిని సందేశం ద్వారా వివరించారు.

జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన పేర్నొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని మన దేశంలోనే కాక, ప్రపంచ స్థాయిలో నెంబర్ వన్ గా నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించటం జరుగుతుందన్నారు. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని, రాష్ట్రాన్ని వర్గికరించుకుని వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయరంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా ఎదగడానికి ప్రణాళికలు రూపొందిశీచటం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన ముగ్గురి కుటుంబ సభ్యులను శాలువా, బోకే ల తో సన్మానించారు. అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నాము వద్ద పూల గుచ్ఛాలతో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కీసర ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి లు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో డిఆర్ ఓ మాలతి, ఇంచార్జీ మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ సుజాత, వ్యవసాయ శాఖ చంద్రకళ, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి, డియస్ ఓ శ్రీనివాసరెడ్డి డిఆర్డిఓ సాంబశివరావు, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, డిటిఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్లోన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఎగరవేస్తున్న పెంట్లవెల్లి తాసిల్దార్ జి, భాస్కర్**

కొల్లాపూర్ జూన్ 2 : (విజన్ ఆంధ్ర) భారత దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు జూన్ 2 వ తేదీ అని ఈరోజు ఒక చరిత్ర సృష్టి రోజు అని, ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా రాష్ట్ర ప్రజలు జరుపుకుంటారు అని పెంట్లవెల్లి మండల తాసిల్దార్ జి ,భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

2026 వ సంవత్సరం తో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి జూన్ 2 నాటికి 12 సంవత్సరాలు పూర్తయిందని (ఒక పుష్కర కాలం),2014 జూన్ 2న అధికారికంగా భారతదేశంలో 28వ (లేదా 29వ) రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది అని.ఇది తెలంగాణ అమరుల త్యాగానికి నిదర్శనమని, రాష్ట్ర ప్రజల శ్రమ, త్యాగాలకు గుర్తు తొలిదశ ఉద్యమం (1969) నుండి మలిదశ ఉద్యమం వరకు సకలజనులు కలిసి పోరాడి స్వరాష్ట్రం సాధించుకున్నామన్నారు. అలాగే కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రభుత్వ కార్యాలయం ముందు ప్రభుత్వ అధికారులు జెండాను ఆవిష్కరించి అమరవీరులను స్మరించుకుంటూ జెండాకు వందనం చేశారు. ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు పోలీసులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అవతరణ వేడుక

పాపన్నపేట, జూన్ 2 విజన్ ఆంధ్ర; తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక పాపన్నపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరిగింది. మంగళవారం పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ప్రతాప రెడ్డి,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విష్ణువర్ధన్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీనివాస రాజు,ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహశీల్దార్ సతీష్ కుమార్ మువ్వన్నెల జెండా ఎగురావేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,భారాస పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ జాతీయ పతికావిష్కరణ చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గునిశెట్టి మల్లేశం,పాపన్నపేట,కొత్తపల్లి ఉప



సర్పంచులు సద్దాం హుస్సేన్,వాంకిడి రాము,వివిధ పార్టీ నాయకులు..కుమ్మరి జగన్,ఉప్పరి వెంకటేశం,ఆకుల శ్రీనివాస్,గౌస్,దోసని సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

బెల్లంపల్లి జూన్ 2 విజన్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ విశిష్టతను వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్ర ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు చేరేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్,డపిస్ట్)కి ఘన సన్మానం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 02: కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ పార్క్ వద్ద తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్,డపిస్ట్) తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు ఆట,పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ, అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ వెంకట రామారావు, అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ అండ్ సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు) ఆధ్వర్యంలో పూల మొక్కను అందజేసి, ఘనంగా శాలువాతో సత్కరించారు.

## తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాల్వంచ సొసైటీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ జరిపిన --- సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పాల్వంచ సొసైటీ కార్యాలయం ఎదుట పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్. మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జాతీయ పతాకావిష్కరణ జరిపారు.

పాల్వంచ ప్రతినిధి జూన్ 2( విజన్ ఆంధ్ర,) ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సే ధ్యేయంగా పాలనా సాగిస్తున్నదన్నారు. 2 లక్షల రూపాయల రైతు రుణ మాఫీ, రైతు భరోసా క్రింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం, 5 లక్షల రూపాయల రైతు భీమా వంటి పథకాలు చేపట్టిందని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని



పాపారావు, సామా జనార్ధన రెడ్డి, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సొసైటీ సీఈవో జి.లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల పునాదులపై నిర్మించబడిన తెలంగాణ నేడు ప్రగతి శిఖరాలను అధిరోహిస్తోంది

## - పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 02: తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్ష్యులు శేరి సతీష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కేపిహెచ్బి కాలనీ మొదటి రోడ్ లో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కారించి, తెలంగాణ కలను సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాలు, అనేక మంది చేసిన త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమ సమయంలో ప్రజలు చూపిన ఐక్యత, పోరాటస్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇచ్చిన మాటపై నిలబడి, రాజకీయ ఒత్తిళ్లు, ప్రతికూల పరిస్థితులను లెక్కచేయకుండా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మొక్కవోని దీక్షతో రాష్ట్ర ఏర్పాటుకు కీలక నిర్ణయాలు తీసుకోవడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయాయి. 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం పన్నెండేళ్లు పూర్తి చేసుకొని పదమూడవ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న వేళ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, చేపడుతున్న సంక్షేమం ప్రజల్లో కొత్త ఆశలు నింపుతున్నాయి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన అందిస్తోంది అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం' లక్ష్యంతో సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తూ ప్రజాదరణ పొందుతోంది. మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గా లకు సామాజిక న్యాయం చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అలాగే, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, డివిజన్ ల అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ జనరల్ సెక్రెటరీ రాజేష్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సభ్యుడు ఫణీంద్ర కుమార్, బాబ్జి కుమార్, రాజు ముదిరాజ్, పొడుగు అప్పారావు, శంకర్ కలికోట, సూరిబాబు, నితీష్ గౌడ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, కొమ్ము బాబు, మల్లి బాబు, మహిళా నాయకురాలు బండి సుధా, స్వరూప గౌడ్, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, దారల వనజ, సరోజ, స్వాతి రెడ్డి, కోమలి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టీ కళ్యాణ్, దుర్గాప్రసాద్, భార్గవ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నూతన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

తానూర్ :జూన్ 02:విజన్ ఆంధ్ర. తానూర్ మండలంలోని ఎల్వత్ గ్రామానికి బదిలీపై నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ మంగళవారం ఎల్వత్ గ్రామ సర్పంచ్ కదం సంతోష్. ఉప సర్పంచ్ అజయ్ పాలకవర్గంతో, గ్రామ పంచాయతీ సిబ్బంది, సభ్యులతో కలిసి స్వాగతం పలికి శాలువాతో సత్కరించి సన్మానించారు. గతంలో కార్యదర్శిగా సేవలం దించిన కరుణ తానూర్ మండలంలోని కర్భాల గ్రామానికి బదిలీ అయ్యారు.

## జిల్లా కేంద్రం లో ఘనంగా టిఆర్ఎస్ జండా పండుగ...



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 02 , (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా లో మంగళవారం జెండాను ఆవిష్కరించడం జరిగింది..

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్, జిల్లా అబ్జర్వర్ మేక లలిత, బోథ్ మాజీ ఎమ్మెల్యే బాపూరావు హాజరయ్యారు,

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలన కుంటుబడిందని ఇప్పుడు మొత్తానికే వెనుకబడిపోయిందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి టీఆర్ఎస్ పార్టీ బలమైన నాయకత్వం గా ఎదుగుతుందని అన్నారు, పాంచ జన్య సూత్రంతో కవితమ్మ ప్రజల వద్దకు వెళ్తుందని అన్నారు,పేద ప్రజలకు ఉచిత విద్య వైద్యం ప్రాముఖ్యత తెలియజేస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు

ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ జిల్లా నాయకులు వేణుగోపాల్ యాదవ్, అసపు ప్రమోద్,సాగంటి రమేష్,కార్తీక్,అశోక్, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 02, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్.ఈ విధంగా బండారి అనూష మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల , అమరవీరుల త్యాగం వల్ల వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని సమకూర్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా మున్సిపల్ కార్గిల్ అమరవీరుల స్థూపానికి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ జగదీష్ గౌడ్ , స్వాతి , ఇజ్జగిరి సంజయ్ , మెహబూబ్ , పరవేస్ , రిజ్వాన్ , మంగేష్ మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చర్లలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### జాతీయ జెండాలను ఆవిష్కరించిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు

చర్ల, జూన్ 2 (విజన్ ఆంధ్ర) : చర్ల మండలంలోని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, రెండు పార్టీల నాయకులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు,

**కేసీఆర్ పరిపాలనలోనే తెలంగాణ అభివృద్ధి**

**బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు**

చర్ల బిఆర్ఎస్ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ 13 ఏళ్ల పోరాట ఫలితంగానే తెలంగాణ సిద్ధించిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, ఉచిత విద్యుత్, దళిత బంధు, పోడు భూముల పంపిణీ వంటి పథకాలతో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, 2028 ఎన్నికల్లో బిఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలిచి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్ మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్**

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్**

మండల కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, ప్రజాస్వామ్య విలువలతో కూడిన సంక్షేమ పాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని, రాష్ట్ర పురోగతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు,

ఈ కార్యక్రమంలో చర్ల మండల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో**

మండలంలో ప్రభుత్వ కార్యాలయాలైనటువంటి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కే ఈదయ్య, విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పరిటాల వెంకటరమణ, చర్ల ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ సాయి వర్ధన్, అటవీ శాఖ కార్యాలయంలో మరియు పలు ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులు జండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

### తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

### పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట జూన్ 2 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు పట్టణంలో మార్కెట్ యార్డ్ మున్సిపల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద పబ్లిక్ క్లబ్ అమరవీరుల స్థూపం ఆర్ డి ఓ కార్యాలయం తదితర కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని మాట్లాడారు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉ ద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఉ ద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వాభిమానానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఉద్యమ ఆశయాల సాధనె తెలంగాణ అమరవీరులకు నిజమైన నివాళి అన్నారు అదేవిధంగా



అచ్చంపేట నియోజకవర్గం లోని మండల కేంద్రమైన బల్మూర్ లో అధికారులు అనధికారులు ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బల్మూరులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెలమల రాంప్రసాద్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవరెడ్డి అధికారులు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నంబావి మండలంలో మిన్నంటిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

చిన్నంబావి, జూన్ 2: (విజన్ ఆంధ్ర) వనపర్తి జిల్లా చిన్నంబావి మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన ప్రత్యేక రాష్ట్ర వేడుకలను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ పాఠశాలలు మరియు వసతి గృహాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మువ్వెన్నెల పతాకాలను ఎగురవేసి నివాళులర్పించారు.

?మండల కేంద్రమైన చిన్నంబావి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దివ్యశ్రీ రంజిత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ సాధనలో ఉద్యమ స్ఫూర్తిని, నిరుద్యోగ యువత బలిదానాలను గుర్తుచేసుకున్నారు. కొప్పునూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ వడ్డేమాన్ చిన్న బిచ్చన్న, లక్ష్మీపల్లిలో సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ జాతీయ పతాకాలను ఆవిష్కరించి ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు జెండా ఎగురవేసి, ఈ విద్యా సంవత్సరం నుంచే పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభమవుతున్నట్లు ప్రకటించారు.

?అదేవిధంగా కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి పథాల వైపు దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఇక పెద్దమారూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జయమ్మ, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ 12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ ఏటా అడుగుపెట్టడం సంతోషకరమన్నారు. అనంతరం పెద్దమారూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ జెండాను ఆవిష్కరించగా, విద్యార్థుల దేశభక్తి గీతాల ఆలపన ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో మండల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉ పాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీసీసీ కార్యాలయం లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 02, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూలతో ఘనంగా నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించి జాతీయ గీతం,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. తదనంతరం డీసీసీ డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు తర తరాలు మరువలేనీవని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కి రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశం లో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో మహిళా సుఖ ప్రసవం

### 108 సిబ్బందికి ధన్యవాదాలు తెలిపిన జోగిపేట్ గ్రామస్తులు

ఇచ్చోడ ,జూన్ 02,( విజన్ ఆంధ్ర) అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం జోగిపేట్ గ్రామనికి చెందిన రూబీనా బీ సోమవారం అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో తన భర్త ముజహీద్ 108 అంబులెన్స్ కాల్ చేయగా అంబులెన్స్ సిబ్బంది సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని అదిలాబాద్ రిమ్స్కి తరలించే క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువ అవ్వడంతో అది గమనించిన ఈఎంటి అనిల్ చాకచౌక్యంతో డెలివరీ చేయగా పండంటి మగ శిశువు జన్మించింది వారిని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించామని పైలెట్ నాగోరావు తెలిపారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ జూన్ 02 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుమారు 1,200 మందికి పైగా విద్యార్థులు, యువకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని. అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వరాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, సంతోషంగా ఈ వేడుకలను జరుపుకుంటున్నామని,వారి త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి అని అన్నారు.

అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ చైర్మన్, కౌన్సిలర్ చేతిలో మీదుగా అందజేశారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాలు, ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా డిసిసి.కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ

# జెండా ఆవిష్కరణ

### జిల్లా డిసిసి అధ్యక్షులు మలిశెట్టి రాజీవ్ రెడ్డి

గద్వాల జూన్ 02( విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మలిశెట్టి రాజీవ్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో జండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరుకుంటూ, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సెక్రెటరీలు జనరల్ సెక్రెటరీలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 02 , (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి మరియు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తమ వంతు నిరంతర కృషి చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా రైతు సోదరులకు ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తన్వీర్ అహ్మద్ , పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి గజానంద్ , దడువయి సంఘం అధ్యక్షులు శంకర్ , సుదర్శన్ , విజయ్ , కమిషన్ ఏజెంట్ అధ్యక్షులు ప్రఫుల్ యాదవ్ గారు రైతులు, హమాలీలు పాల్గొన్నారు

# ఎన్టీపీసీలో స్వరాష్ట్ర సంబరాలు!!

- గర్వంగా ఎగిరిన గులాబీ జెండా
- కలబోసిన ఉద్యమ స్మృతులు
- ఎన్టీపీసీ ప్రగతికి ఉద్యోగులే బలం
- దేశ నిర్మాణంలో సంస్థ పాత్ర అమోఘం
- జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్




పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 2 (విజన్ ఆంధ్ర): ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్ట్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కేవలం ఒక అధికారిక కార్యక్రమంలా కాకుండా, నేల గొప్పతనం, అమరవీరుల త్యాగాలను, ఎందరో కన్న కలల సాకారమైన క్షణాలను గుర్తుచేస్తూ ఎంతో సెంటిమెంట్‌గా, భావోద్వేగాల కలబోతగా జరిగాయి. జ్యోతి ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ సంబరాల్లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది గుండెల్లో తెలంగాణ భావన ఉప్పొంగగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్ తెలంగాణ జెండాను ఎగురవేస్తుంటే అక్కడున్న ప్రతి ఒక్కరి కళ్లు గర్వంతో మెరిశాయి. ఆ వెంటనే వినిపించిన 'జయ జయహే తెలంగాణ' జనపదం.. ఎన్నో ఏళ్ల పోరాట స్మృతులను, సాధించుకున్న స్వరాష్ట్ర స్వప్నాన్ని కళ్లముందు కదలాడేలా చేసి ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది. చేరవచ్చిన అతిథులకు బొకేలతో స్వాగతం పలుకుతూ, కేక్ కట్ చేసి ఒకే కుటుంబంలా ఆనందాన్ని పంచుకుంటున్న ఆ క్షణాల్లో.. నాడు ఉద్యమ కాలంలో పడ్డ కష్టాలు, నేడు సాధిస్తున్న ప్రగతి ప్రయాణం అందరిలోనూ ఒక తెలియని సంతృప్తిని నింపాయి. కార్మిక సంఘాలైన ఎన్టీపీసీ కార్మిక్ సంఘ్, మజ్దూర్ యూనియన్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, ఎన్‌బీసీ ప్రతినిధులు ప్రసంగిస్తూ.. ఈ మట్టి కోసం, ఈ నీళ్ల కోసం జరిగిన పోరాట ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంటే సభలో ఒకవిధమైన నిశ్శబ్దం, ఆపై ఎనలేని గౌరవం వ్యక్తమయ్యాయి. ముఖ్యఅతిథి ముకుల్ రాయ్ మాట్లాడుతూ.. ఈ ప్రగతి ప్రయాణంలో అహోరాత్రులు శ్రమిస్తున్న ఎన్టీపీసీ ఉద్యోగులే ఈ సంస్థకు, రాష్ట్రానికి నిజమైన బలమని, దేశ నిర్మాణంలో వారి పాత్ర వెలకట్టలేనిదని భావోద్వేగంగా కొనియాడారు. అనంతరం, కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా.. స్వేచ్ఛా వాయువులను పీలుస్తూ రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలినప్పుడు, అవి పైపైకి దూసుకెళ్తుంటే మన రాష్ట్రం కూడా ఇలాగే ఉన్నత శిఖరాలకు చేరాలని ప్రతి హృదయం ఆరాటపడింది. చివరగా వందన సమర్పణ, ఆపై జాతీయ గీతాలాపనతో ముగిసిన ఈ వేడుక, కేవలం ఒక రోజు పండుగలా కాకుండా.. తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని, సమిష్టి ఎదుగుదలను చాటుతూ ఎన్టీపీసీ కుటుంబ సభ్యుల మనసుల్లో ఎప్పటికీ చెరిగిపోని ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది.

## దుబ్బగూడలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి..

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 02 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల మండలం లోని దుబ్బగూడలో లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై, లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకను లాంఛనంగా ప్రారంభించారు. ఈ మేరకు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్పల్లి శ్రీనివాస్ రెడ్డి , మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ , ఎంపీడీఓ కృష్ణవేణి , ఎంపీఓ నందిని , కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసేన వెంకట్ రెడ్డి , వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అచ్చంపేట లో ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశాలు

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట జూన్ 2 ( విజన్ ఆంధ్ర) అచ్చంపేట పట్టణంలో వివిధ వార్డులలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం చేసుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు మంగళవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు గౌరవప్రదమైన నివాస గృహాలు నిర్మాణం చేయడమే ఇందిరమ్మ పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసి గృహ నిర్మాణం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు అర్హులైన కుటుంబాలకు సొంత ఇంటి కల సహకారం అవడం చాలా సంతోషమన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు లభిదారులు పాల్గొన్నారు

## మిడ్జిల్ మండల గీర్ధవారి గా మాధవి



మిడ్జిల్ జూన్ 2,( విజన్ ఆంధ్ర ) మిడ్జిల్ మండల నూతన గిర్దావరి గా బాధ్యతలు స్వీకరించిన పి.మాధవి రేపటి నుండి ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. ఆమె కలెక్టర్ కార్యాలయం డి సెక్షన్ నుండి నేరుగా మండల కేంద్రానికి గిర్ధవారిగా వచ్చిన్నట్లు మీడియా కు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ జూన్ 02 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన రెడ్డి పోగు నాగన్న కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 11,500 రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ ను పరిశీలన చేసిన సర్పంచ్

నందిగామ:జూన్ 02(విజన్ ఆంధ్ర న్యూస్): రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను మంగళవారం స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తడి,పొడి చెత్తను వేరు చేసే డంపింగ్ యార్డ్ కేంద్రాన్ని పరిశీలిస్తూ నందిగామ మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్,ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి,వార్డుసభ్యులు అగ్గి ప్రసాద్ గౌడ్,అగ్గి మమత సూరి,శివగళ్ల సురేష్,బొమ్మగల నర్సింలు,టైలర్ కృష్ణ,నాయకులు జంగయ్య గౌడ్,ఎండి గని,పెంటయ్య గౌడ్,అగ్గి అంజయ్య గౌడ్,ప్రభయ్య,ఎర్రగారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం విద్యార్థులు, ఉద్యమకారుల పోరాట ఫలితం: ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి జూన్ 2 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర సాధన అనేది విద్యార్థులు, ఉద్యమకారులు మరియు ప్రజల సుదీర్ఘ పోరాట ఫలితమని, ఆ పోరాటానికి నాయకత్వం వహించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాత్ర చారిత్రాత్మకమని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.

మంగళవారం కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు.

వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 78 రోజులపాటు ఉచితంగా నిర్వహించిన అంబలి కేంద్రం, చలివేంద్రం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివాసముంటున్న సల్మా అనే మైనార్టీ కుటుంబాన్ని పరామర్శించారు. ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి గృహ నిర్మాణ సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

కల్వకుర్తి నియోజకవర్గంలో రైతులు పండించిన వడ్లు, మొక్కజొన్నను ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి హైవేపై వడ్లను ఎండబెడుతున్న రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని సంఘీభావం ప్రకటించారు.

అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ తర్నికల్ నాయకుడు సురేష్ గౌడ్‌ను ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమాల్లో సూర్యప్రకాశ్ రావు, భావండ్ల మధు, కౌన్సిలర్లు రాము నాయక్, సుశీల, ఈశ్వరయ్య, మనోహర్ రెడ్డి, దారమోని గణేష్, ఆర్య వైశ్య సంఘం నాయకులు శ్రీనివాసులు, ప్రసాద్, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

### - పలుచోట్ల నిలిచిన రాకపోకలు

చర్ల,జూన్ 2 (విజన్ ఆంధ్ర): గత కొన్ని రోజులుగా భానుడి భగభగలకు, తీవ్రమైన ఎండ తాపానికి అల్లాడిపోతున్న చర్ల మండల ప్రజలకు ఒక్కసారిగా ఉపశమనం లభించింది, మంగళవారం సాయంకాలం సమయంలో మండలంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది, ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం దంచి కొట్టింది.

రహదారుకు అడ్డంగా నేలకొరిగిన భారీ వృక్షాలు, నిలిచిన రాకపోకలు

ఈ అకాల భారీ వర్షం కారణంగా మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీరు రహదారిపై నిలిసిపోయింది. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు, ముఖ్యంగా స్థానిక రాహుల్ విజ్ఞాన విద్యాలయం ప్రాంగణంలో ఒక భారీ వృక్షం విరిగి ప్రధాన రహదారిపై పడటంతో రాకపోకలకు మరియు విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది, రహదారికి అడ్డంగా చెట్టు



పడిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. మరికొన్ని ప్రాంతాల్లోనూ రహదారులపై నీరు చేరడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. తీవ్రమైన వేడి నుంచి ఒక్కసారిగా చల్లటి గాలులు వీయడంతో వాతావరణం చల్లబడినప్పటికీ, హఠాత్తుగా కురిసిన ఈ భారీ వర్షం చర్ల మండలాన్ని కాసేపు అతలాకుతలం చేసింది.

## ఒకే స్తంభంపై జాతీయ, రాజకీయ జెండాలు

### -- ఆగ్రహానికి దారితీసిన వివాదం

### జీడిమెట్ల సర్కిల్ ( సిఎంసి) అధికారుల ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు -- నదీమ్‌పై కేసు నమోదు

జీడిమెట్ల జూన్ 2 (విజన్ ఆంధ్ర) హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా గౌరవానికి సంబంధించిన వివాదాస్పద ఘటన వెలుగులోకి వచ్చింది. ఒకే జెండా స్తంభంపై జాతీయ పతాకంతో పాటు రాజకీయ పార్టీ జెండాను ఎగురవేసిన ఘటనపై జీడిమెట్ల సర్కిల్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన జాతీయ జెండా గౌరవ నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ జీడిమెట్ల సర్కిల్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు నదీమ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరుగుతున్న సమయంలోనే అదే స్తంభంపై రాజకీయ పార్టీ జెండాను కూడా ఎగురవేయడం జరిగినట్లు తెలిసింది. ఇది జాతీయ గౌరవానికి భంగం కలిగించే చర్యగా అధికారులు పేర్కొన్నారు. నిందితుడిపై భారత జాతీయ జెండా నియమావళి-2002 ఉల్లంఘనతో పాటు, జాతీయ గౌరవ అవమాన నివారణ చట్టం 1971లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ ఘటనపై మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని, పూర్తి వాస్తవాలు దర్యాప్తులో వెలుగులోకి వస్తాయని పోలీసులు వెల్లడించారు.

## కేతి బచావో అభియాన్ రైతులకు అవగాహన కార్యక్రమం

పెద్ద శంకరంపేట్: జూన్ 2: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలంలో వ్యవసాయ శాఖ ద్వారా కేతి బచావో అభియాన్ కింద పెద్దశంకరంపేట్, కోలపల్లి, గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది దీని ద్వారా రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా రైతులు పంట మార్పిడి తప్పకుండా చేసుకోవాలని దీనివలన భూసారం అనేది ఎప్పటికప్పుడు నిక్షిప్తమై పంటల దిగుబడి అధికంగా ఉంటుంది సమతుల్య ఎరువుల యజమాన్యం వలన భూమిచౌడుబారకుండా మొక్కల ఎదుగుదల కు ఉపయోగపడుతుంది పామాయిల్ పంట ద్వారా రైతులు అధిక లాభాలు ప్రతినెల పొందవచ్చని క్లుప్తంగా వివరించడమైనది ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకొని భూమి లోపల పోషక వివరాలు మరియు ఇతర లవణాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని మొక్కకు ఏమేమి ఎరువులు వేయాలో ఏవి తక్కువ ఎక్కువ వేయాలో తెలుసుకొని పంట ఆరోగ్యకరమైన దిగుబడి పొందవచ్చు పచ్చి రొట్ట ఎరువుల ఉపయోగాలు అందుబాటులో ఉన్న జీలుగా జనుముల వివరాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోళ్లపల్లి సెక్రెటరీ ఉపసర్పంచ్ రైతులు అదేవిధంగా పెద్ద శంకరంపేట్ సెక్రెటరీ ఏఈవోలు వినీత్, అఖిల్, సుభాష్, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ పాల్గొన్నారు.



## పల్లెల్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు....

### - జాతీయ జెండాను ఎగురవేసిన సర్పంచ్ లు

కారేపల్లి,జూన్ 2 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి మండలంలోని పలు గ్రామపంచాయతీలలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ లు హనుమంతరావు,ఈసాల వెంకటేశ్వర్లు,కల్తీ భద్రయ్య,ప్రియాంక,పద్మావతి,జయమ్మ,పొడుగు పెంటయ్య,రాజులు జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకొని వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దశాబ్దాల పోరాటం,వేలాది మంది త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణాభివృద్ధి,సాగునీరు,విద్య,వైద్యం,మౌలిక సదుపాయాల రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని అన్నారు.తెలంగాణ సాధన కోసం ఉద్యమించిననాయకులు,విద్యార్థులు, ఉద్యోగులు,ప్రజల త్యాగాలను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు,నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి జూన్ 02 విజన్ ఆంధ్ర : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం పట్టణంలోని టీజీబీకేఎస్ కార్మిక సంఘం కార్యాలయ ఆవరణలో, అలాగే స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండాలను ఎగురవేశారు.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉదయం నుంచే జెండావందన కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరుల సేవలను కొనియాడుతూ వారి ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి



శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, తెలంగాణ రాష్ట్రం సాధన వెనుక వేలాది మంది ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాలు ఉన్నాయని అన్నారు.

ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వం, దీక్షలు, నిరంతర ఉద్యమం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి అమరుడి త్యాగాన్ని ప్రజలు ఎప్పటికీ మరువరని ఆయన అన్నారు.

## పెద్దశంకరంపేటలో ఎరువుల దుకాణాలపై సంయుక్త తనిఖీలు..

### - నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు: తహసీల్దార్ నారాయణ

పెద్ద శంకరంపేట్: జూన్ 2: విజన్ ఆంధ్ర: రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పెద్ద శంకరంపేట తహసీల్దార్ నారాయణ తెలిపారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమకృష్ణ, రైతు నేస్తం, రైతు మిత్ర తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, స్టాక్ బోర్డులు, ఈ-పాస్ నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నారాయణ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. నకిలీ విత్తనాలు లేదా నాసిరకం వ్యవసాయ ఉత్పత్తులను



విక్రయించినట్లయితే చట్టపరంగా, శాఖాపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ మాట్లాడుతూ ఎరువుల విక్రయాలను ఈ-పాస్ యంత్రంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, స్టాక్ బోర్డులో నిల్వలు, ధరల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని డీలర్లకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందని తెలిపారు.రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి తనిఖీలు మరింత విస్తృతంగా కొనసాగనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

మధిర,జూన్2(విజన్ ఆంధ్ర)అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని,సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి, సామాజిక భద్రత,మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మధిర మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి.ముందుగా మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటాన్ని, తెలంగాణ ప్రజల త్యాగాలను గుర్తించిన సోనియా గాంధీ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించారని తెలిపారు.అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష అని,ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ కార్యదర్శి సిబ్బంది, కార్మికులు,వివిధ రాజకీయ పార్టీకి చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు.



## కేసులతో సంబంధం లేకుండా నికార్సైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

### - జేఏసీ ఉద్యమకారుల ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం రోజున నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీ క్యాంప్ ఆఫీస్ వద్దకు నడుస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు.దింతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తెలంగాణ అవతరణ దినోత్సవము రోజున మంత్రిపొన్నం ప్రభాకర్ కి ఉద్యమకారుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళితే అడ్డుకోవడం అంటే ఉద్యమకారులను అవమానించేడమేనని జేఏసీ మండిపడింది. రాజకీయ పార్టీలకతీతంగా,ఉద్యమ సంస్థలు, ఉద్యోగ ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థి, యువజన, కర్షక,కార్మిక, జర్నలిస్టుల, వివిధ వృత్తి సంఘాల ఉద్యమకారులు ఆధ్వర్యంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఓస్డిడికి వినతి పత్రం సమర్పించారు. జేఏసీ హుస్నాబాద్ నియోజక వర్గం కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యమ కమిటీ లో రిటైర్డ్ జడ్జి లేదా ఐఏఎస్ , ఐపీస్ లను కమిటీ లో సభ్యులుగా చేర్చి విస్తరించడం ద్వారా సమగ్రంగా ఉంటుందని,కేసులకు సంబంధం లేకుండా నికార్సైన ఉద్యమ కారులను గుర్తించాలన్నారు. జేఏసీ నియోజకవర్గం కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలాలు, 25వేల పెన్షన్, ఉచిత విద్య, వైద్యం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందించాలని, ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన వారికి వయస్సుతో సంబంధం లేకుండా ఉ



ద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ జనసభ, తెలంగాణ ప్రజాఫ్రంట్ ప్రజాసంఘాల ప్రతినిధులు బిఆర్ఎస్, సిపిఐ, బీఎస్పీ పార్టీలు అంబేద్కర్ సంఘాల ఉద్యమకారులు కోయడ కొమురయ్య, సుధీర్ బాబు,ఎండీ అన్వర్ , వంగ వెంకట్రాంరెడ్డి,అయిలెని మల్లికార్జునరెడ్డి, ఎడబోయిన తిరుపతి రెడ్డి,గడిపే మల్లేష్,అందే స్వామి,గాదెపాక రవీందర్, జగదీశ్వర్,మాట్ల వెంకటస్వామి,కన్నోజు రామకృష్ణ, బండి రమణ రెడ్డి, భూక్యా మంగ,లావుడ్యా మానస,సూరంపల్లి పరుశురాం,చెప్యాల ప్రకాశ్, ఐలేని సంజీవరెడ్డి, గూడెం లక్ష్మి,పచ్చిమట్ల రవీందర్ గౌడ్, చిత్తారి శ్రీనివాస్, తొందూరి ఎల్లయ్య, నాంపల్లి సమ్మయ్య, వికాస్ యాదవ్, లక్ష్మణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### - మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప




అలంపూర్ జూన్ 02 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బింగిదోడ్డి దొడ్డెప్ప మాట్లాడుతూ
మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రాజోలి, పచ్చర్ల, కొంకల గ్రామాలలో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్టు అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగి దొడ్డి దొడ్డెప్ప, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ తెలిపారు.

## ప్రైవేట్ టీచర్ల పై కార్పొరేట్ కొరడా

భూపాలపల్లి జిల్లా జూన్ 02 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పైలెట్ కాలనీ లోని సింగరేణి కార్మికులు ఉండే క్వార్టర్స్ కు వెళ్లి మీ ఇంటిలో పిల్లలు ఎంత మంది ఉన్నారు ఉంటే ఎం చదువుతున్నారు మా స్కూల్ కు పంపించండి అని స్కూల్ కు సంబందించిన బ్రోచర్ ఇచ్చి వాళ్లకు సంబందించిన చిరునామా, ఫోన్ నంబర్లు తీసుకొని మేము మళ్ళీ కలుస్తామని వెళ్లారు.ప్రైవేట్ టీచర్ల కు పిల్లలను చేర్పిస్తేనే కొనసాగింపు.
జీతం పెంపు ఇబ్బందులు పడుతున్న బోధన, బోధనేతర సిబ్బంది మండుటెండలో ఇంటింటికీ తిరుగుతున్న వైనం వారంతా విద్యావంతులు. భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యా యులు. వారి భవిష్యత్ మాత్రం అగమ్యగోచరం. పనిచేసేది పాఠశాలలోనైనా సెలవనే మాటే ఉండదు. వేసవి సెలవులైనా పాఠశాల లో పనిచేయాల్సిందే. ఇక కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందంటే గుండెల్లో రైళ్లు పరిగెడు తుంటాయి. యాజమాన్యం చెప్పినన్ని అడ్మిషన్లు చేయించకపోతే ఉద్యోగం ఉంటుందో, ఊడుతుం దో తెలియదు. అందుకే వేసవి సెలవుల్లోనూ ఇంటింటికీ తిరుగుతూ 'మీ పిల్లలను మా విద్యాసంస్థ ల్లో చేర్పించండి.. ఫీజులో రాయితీ కూడా ఇప్పిస్తాం. 'అంటూ తల్లిదండ్రులను బతిమిలాడుతున్నారు.
ప్రైవేట్, కార్పొరేటర్ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది మెడపై అడ్మిషన్ల కత్తి వేలాడుతోంది. 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు భారీగా చేయాలంటూ యాజమాన్యాలు టార్గెట్ లు విధిస్తూ టీచర్లను ఇబ్బందులకు గురించేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

## కళాశాల అధ్యాపకులకు ప్రిన్సిపాల్ సిబ్బంది సన్మానం

కారేపల్లి,జూన్ 02 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు పాఠ్య పుస్తకా రచనా కమిటీలోకి ఎంపికైనచరిత్ర అధ్యాపకులు తమ్మిశెట్టి శ్రీనివాస్ మెకానికల్ ఇంజనీరింగ్ ఒకేషనల్ అధ్యాపకులు దుర్గాప్రసాద్ లను సోమవారం కళాశాల ప్రధానాచార్యులు నోముల విజయ కుమారి అధ్యాపకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ పాఠ్య పుస్తక రచన సరళ భాషలో ఉండాలని,విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరిగేలా ప్రేరణ కలిగించాలని సూచన చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడమే కాకుండా ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తుందన్నారు.కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా కళాశాల విద్యార్థులు రాణిస్తూ నేడు ఉన్నత పదవుల్లో ఉన్నారన్నారు. ఇదే సందర్భంలో కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పై వచ్చిన నరేష్ కు కళాశాలకు స్వాగతం చెబుతూ సన్మానించారు



# త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు

### హుస్నాబాద్ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మంత్రి పొన్నం రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోణాలు రచించిన అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా ఏర్పడిందని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు యూపీఏ చైర్మన్ సోనియాగాంధీ ప్రధాని మన్మోహన్ సింగ్ మిత్రపక్షాలు కలిసి తెలంగాణ ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ఉద్యమాన్ని గౌరవిస్తూ రాష్ట్ర ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకతీతంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.రాజకీయాలు వేరు తెలంగాణ తాత ముత్తాతల నాటి ఆకాంక్షల కనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు పని చేయాలని,ప్రజల లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగుతయాన్నారు.తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు అమరుల కమిటీ నివాళు లర్పిస్తున్నామని, త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు లభించేలా రాష్ట్రానికి జమించిన వారికి గుర్తించేలా గౌరవిస్తామన్నారు.తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని తెలంగాణ ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత,కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్ గంపల శ్రీనివాస్ అక్కు శ్రీనివాస్ వడ్డేపల్లి వెంకటరమణ, వెన్న రాజు, కోమటి సత్యనారాయణ, లావుడియా బిక్యా నాయక్ స్థానిక కౌన్సిలర్లు ఏఎంసీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో విశేష సేవలు

### - లైన్‌మ్యాన్ బి. దేవ్‌సింగ్‌కు "ఉత్తమ ఉద్యోగి" అవార్డు.



టేకులపల్లి జూన్ 02 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బొమ్మనపల్లి ఆపరేషన్ సెక్షన్‌లో లైన్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న బి. దేవ్‌సింగ్కు "ఉత్తమ ఉద్యోగి" అవార్డు ప్రదానం చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఆయన 11 కేవీ ముత్యాలంపాడు ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. గాలి తుఫానులు, భారీ వర్షాలు, చెట్లు విరిగి పడటం వంటి విపత్కర పరిస్థితుల్లో విద్యుత్ లైన్లకు ఏర్పడిన అంతరాయాలను తొలగించడంలో ఆయన విశేష కృషి చేశారు. ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తూ, అనేక సందర్భాల్లో 48 నుంచి 72 గంటలపాటు విశ్రాంతి లేకుండా పనిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకితభావం, విధి నిర్వహణలో ప్రదర్శించిన నిబద్ధత, అత్యవసర పరిస్థితుల్లో అందించిన సేవలను గుర్తించిన శాఖ అధికారులు డీఈ, ఏడీఈ, ఏఈల సిఫార్సుల మేరకు ఆయనను "ఉత్తమ ఉద్యోగి" అవార్డుకు ఎంపిక చేశారు. వరంగల్‌లో నిర్వహించిన టీజీఎన్‌పీడీసీఎల్ కంపెనీ స్థాయి వేడుకల్లో ఈ అవార్డును ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న బి. దేవ్‌సింగ్‌ను విద్యుత్ శాఖ అధికారులు, సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అభినందించారు. విద్యుత్ రంగంలో ఆయన అందిస్తున్న సేవలు ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

# కాంగ్రెస్ మాయమాటల ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యం

### - మాజీ జెడ్పీ చైర్మన్ ధ్వజం





మధిర,జూన్2(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర పట్టణంలోని భరత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసారు.కార్యక్రమంలో భాగంగా మధిర మేజర్ సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా,నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి వందనం చేశారు.హోరెత్తిన భారీ బైక్ ర్యాలీ జెండా ఆవిష్కరణ అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నుండి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా, మధిర మెయిన్ రోడ్డు గుండా సాగుతూ స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వరకు చేరుకుంది. కమల్ రాజు నేతృత్వంలో సాగిన ఈ ర్యాలీతో మధిర పురవీధులు గులాబీ మయంగా మారాయి.కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అగ్రగామితెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ శ్రేణులను ఉద్దేశించి లింగాల కమల్ రాజు ప్రసంగించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను, అమరవీరుల త్యాగాలను గుండెల్లో నింపుకొని, చావు నోట్లోకి వెళ్లి మరీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. గడిచిన పదేళ్ల కాలంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని గుర్తుచేశారు.కాంగ్రెస్ చేతగానితనాన్ని ఎండగట్టిన కమల్ రాజుప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కమల్ రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొన్ని శక్తులు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో, నెరవేర్చలేని చేతగాని హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వానికి తెలంగాణను పాలించడం చేతకావడం లేదు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక, తెలంగాణ సంపదను ఢిల్లీకి దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారు.లింగాల కమల్ రాజు, బీఆర్ఎస్ ఇంచార్జితెలంగాణ వ్యతిరేక శక్తుల కుట్రలు సాగకుండా, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని కమల్ రాజు పిలుపునిచ్చారు. కేసీఆర్ గారి అడుగుజాడల్లో నడుస్తూ, తెలంగాణ కోసం నిరంతరం పాటుపడతామని ఈ సందర్భంగా కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు కూలీల సమస్యల పరిష్కారమే లక్ష్యం

టేకులపల్లి, జూన్ 2 (విజన్ ఆంధ్ర) : అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు మంగళవారం సారపాకలో నిర్వహించనున్న నేపథ్యంలో టేకులపల్లి మండలం నుంచి ఎన్నికైన ప్రతినిధులు మహాసభలకు బయలుదేరారు. రైతు, కూలీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏఐకేఎంఎస్ తన జిల్లా మహాసభలను నిర్వహిస్తోంది. ఈ మహాసభల్లో రైతు కూలీల సంక్షేమం, వ్యవసాయ రంగ సమస్యలు, రైతాంగానికి సంబంధించిన వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, గుగులోతు రామచంద్, ఎట్టి నరసింహారావు, భూక్య నర్సింగ్ మాట్లాడుతూ, మహాసభలో ఆమోదించే తీర్మానాలు మరియు నిర్ణయాలను టేకులపల్లి మండలంలో అమలు చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక చట్టాలు, విధానాలపై మహాసభలో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా మహాసభలకు బయలుదేరిన వారిలో ఏఐకేఎంఎస్ నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, భూక్య నర్సింగ్, గుగులోతు రామచంద్, మాజీ సర్పంచ్ భూక్య కిర్యా, అనంతోజు చంద్రచారి, ఎట్టి నరసింహారావు, పాయం సూరయ్య, కల్తీ స్వామి, బాలు, మేకల పొట్టయ్య తదితరులు ఉన్నారు.

## కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులను సన్మానించిన చైర్మన్ నీరజ

కల్లూరు, జూన్ 02(విజన్ ఆంధ్ర ) పట్టణం లోని వ్యవసాయ మార్కెట్లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా పోట్రు అర్జున్ రావు, టౌన్ అధ్యక్షులు గా షేక్ ఉస్మాన్ లను శాలువాతో సన్మానించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అలకుంట నరసింహారావు. ఈ కార్యక్రమం లో మండలాల సర్పంచులు, ఏఎంసీ డైరెక్టర్లు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటేశ్వరి,కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్ద శంకరంపేట్: జూన్ 2: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, పార్టీ నాయకులు జంగం రాఘవులు తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ సారథ్యంలో సాగిన ఉద్యమం చరిత్రాత్మకమైందని, అనేక మంది ఉద్యమకారుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ సారథ్యంలో ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం కృషి చేసిందని, రైతులు, విద్యార్థులు, మహిళలు, పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని నాయకులు గుర్తు చేశారు.



తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకత్వం కేసీఆర్‌దేనని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు**

**- తాడిచర్లలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు..**

**జాతీయ జెండా ఆవిష్కరణ**

మల్హర్, జూన్ 02 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిచెర్ల హనుమాన్ సెంటర్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూఎఫ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్ హాజరై మాట్లాడారు. దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో వీరుల ఆత్మబలిదానాలు, అక్రమ కేసులు, అరెస్టులను లెక్కచేయకుండా జైలు గోడలను ముద్దాడిన త్యాగధనుల పోరాట ఫలితమే నేటి తెలంగాణ స్వరాష్ట్రం అని కొనియాడారు. కవుల అక్షరాలు, కళాకారుల పాటల ఉద్యమ కెరటాల వల్లనే తెలంగాణ సిద్ధించిందన్నారు. అయితే, గత ప్రభుత్వం ఉద్యమకారులను, ఉద్యమ ఆకాంక్షలను పూర్తిగా విస్మరించిందని వారు విమర్శించారు. ఎందరో కొట్లాడి సాధించిన



తెలంగాణను కేవలం ఒక్కడి వల్లే వచ్చిందనే అహంకారపూరిత మాటలతో అమరుల త్యాగాలను, ఉద్యమకారులను అవమానించారని మండిపడ్డారు. అందుకే తెలంగాణ సమాజం గత పాలకులకు తగిన గుణపాఠం చెప్పిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు టీయూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, బడితల వెంకటస్వామి, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, బండారి యశోద, గడ్డం సమ్మక్క, మీనుగు నాగేష్, ఆకుల రాజేశం, ఆకుల సదానందం, బండారి శంకరయ్య, గణేష్, రేకుంట గోవర్ధన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం

కల్లూరు, జూన్ 02(విజన్ అంధ్ర ) : ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం (తెలంగాణ అవతరణ దినోత్సవం) ఎంతో ఘనంగా జరుపుకుంటారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా జూన్ 2, 2014న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి తెలంగాణ భారతదేశంలో 29వ రాష్ట్రంగా అధికారికంగా అవతరించింది ఈ సందర్భం గా మండల పరిదిలో పేరువంచ గ్రామ పంచాయితి కార్యాలయం లో ఏర్పటు చేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన గ్రామ పంచాయితి సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి.

ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పరిమి కృష్ణ వేణి, పంచాయితీ కార్యదర్శి కందాల రాజు,ఉపాధ్యాయులు,అంగన్వడీ టీచర్ లు, ఆశా కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

**- ఉద్యమకారులను మభ్యపెట్టి ఇచ్చిన హామీలపై నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమం చేపడుతాం**

**- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 2 :ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలు, కెసిఆర్ లాంటి తెలంగాణ వాదులు, తెలంగాణలోని సబ్బండ వర్గాల ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ 1969 నుంచి 2014 వరకు ఎందరో తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమాలు చేశారన్నారు. 2001లో కేసీఆర్ ఆధ్వర్యంలో మొదలైన ఉద్యమం రాష్ట్రం సాధించే వరకు కొనసాగిందన్నారు. 2009లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి తీసుకోవడంతో ఉద్యమం ఉవ్వెత్తున లేచిందన్నారు. ఉద్యమానికి దిగివచ్చిన కేంద్రం ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిందని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు సైతం ఉద్యోగం కల్పించిన ఘనత కేసిఆర్కే చెందుతుందని అన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను మభ్యపెడుతూ కాలం వెల్లదీయకుండా వెంటనే వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. లేకుంటే ఉద్యమకారులతో కలిసి పెద్ద ఎత్తున మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాలపాలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎట్లాగూ నెరవేర్చడం లేదని, కనీసం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలనైనా ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. త్వరలోనే హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామ గ్రామాన తిరిగి ప్రజలతో మమేకమై పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని సతీష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అన్వర్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ కౌన్సిలర్లు గాదెపాక రవీందర్ వాల సుప్రజానవీన్, బొల్లి శ్రీనివాస్, గడిపె సతీష్, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మృతి చెందిన జీపీ వర్కర్ కుటుంబానికి

# పరామర్శ

## ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన సర్పంచ్, కార్యదర్శి

మల్హర్, జూన్ 02 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు ఇందారపు చిన్న రాజయ్య సోమవారం వడదెబ్బతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. కాగ మంగళవారం తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, జీపీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సర్పంచ్ తన వ్యక్తిగతంగా రూ 5,000 నగదు అందజేయగా కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి క్వింటాల్ బియ్యం, నిత్యవసర సరుకులను అందజేసి అండగా నిలిచి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, ఇందారపు సారయ్య, తిర్రి అశోక్, కామ బాబు, పమ్మిడి నిరంజన్ రావు, చల్ల మహేందర్, కారోబార్ హజ్మత్ అలీ, పైడాకుల సమ్మయ్య, కొత్త గొల్ల రాజయ్య, మేనం రాకేష్, రామిడి శ్రీనివాస్, చోటే, గాండ్ల రమేష్, తమ్మిశెట్టి లింగమయ్య, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

పెద్ద శంకరంపేట్: జూన్ 2: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన నూతన గృహప్రవేశ మహోత్సవాల్లో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది. లబ్ధిదారులు ఎంతో ఆనందంతో, ఆత్మీయతతో నూతన గృహాల్లోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూరేలా నిరంతరం కృషి చేస్తాం. నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాలన్నీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి, అని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేటమండలసర్పంచులు,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను పట్టించుకోవడం లో ప్రభుత్వం విఫలం

భూపాలపల్లి జిల్లా జూన్ 02 (విజన్ ఆంధ్ర ) తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో లాభాపేక్ష లేకుండా ఎలాంటి నిస్వార్థం లేకుండా కళ్ళకు కట్టినట్లు ప్రజలకు చూపించిన జర్నలిస్టులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య .జర్నలిస్టులు లేకపోతే ఈ యొక్క ఉద్యమకారులు ముందుకు రాలేరు కాబట్టి జర్నలిస్టులను ఆదుకునెందుకు ప్రభుత్వం ఇప్పటికయినా జర్నలిస్టులను గుర్తించాలనిజర్నలిస్టు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

## తెలంగాణ అమరుల ఆశయాల సాధనకు పోరాటాలు కొనసాగాలి: సీపీఐ

బెల్లంపల్లి జూన్ 2 విజన్ ఆంధ్ర : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లిలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. పార్టీ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి, సీనియర్ నాయకుడు చిప్ప నరసయ్య మాట్లాడుతూ అనేక మంది అమరుల త్యాగాలు, ప్రజా పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ సాధన వెనుక ఉన్న ఆశయాలను పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం మైనారిటీలపై దాడులు, ప్రజాస్వామ్య హక్కుల హరణకు పాల్పడుతోందని ఆరోపించారు. కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ పారిశ్రామికవేత్తలకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని, దీనివల్ల కార్మికులపై పనిభారం పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.



అనంతరం గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించిన మంతెన భాస్కర్‌ను, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బొంకూరి రామచందర్‌ను సన్మానించారు.

కార్యక్రమంలో బొల్లం తిలక్ అంబేద్కర్, బొంతల లక్ష్మీనారాయణ, అక్కపెల్లి బాపు, డీఆర్ శ్రీధర్, జేసీ మాణిక్యం, రత్నం రాజం, మేకల రాజేశం, జూపాక కొమురయ్య, కాజీపేట స్వర్ణలత, కామెడి దుర్గయ్య, ఇనుముల రాయమల్లు, ఎన్. శివకృష్ణ, కే. తిరుపతి, తూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం -

## వారి ఆశయాల సాధనే మనందరి లక్ష్యం : ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, జూన్ 02 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరులను స్మరించుకుని ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ సాధిస్తున్న పురోగతి ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా, వైస్ చైర్మన్ రాములు గౌడ్, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి (డివిఆర్), మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, నాయకులు దావల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, పాండు యాదవ్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, గుండాల రాములు, నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ నాగరాజుపై కలెక్టర్‌కు వీఓఏల ఫిర్యాదు!

## విధుల నుండి సస్పెండ్ చేయాలని వీఓఏల యూనియన్ డిమాండ్

మల్హర్, జూన్ 02 విజన్ ఆంధ్ర : మహిళా సిబ్బందిపై వేధింపులకు దిగుతున్న క్లస్టర్ సీసీ సిహెచ్ . నాగరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్హర్ రావు మండల వీఓఏ ల యూనియన్ సభ్యులు సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి లో బాగంగా ఫిర్యాదు చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం మే 18 నుండి సమ్మె చేస్తుండగా, మే 31 ఆదివారం రోజు కొండంపేట వీఓఏ అక్కల ప్రమీలకు సీసీ నాగరాజు వరుసగా ఫోన్లు చేసి తీవ్ర అభ్యంతరకరంగా మాట్లాడారన్నారు. సమ్మె ముగిశాక మీ సంగతి చూస్తానంటూ ఆయన బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు అక్కల ప్రమీల కన్నీటి పర్యంతమవుతూ ఆవేదన వ్యక్తం చేశారు. క్లస్టర్ పరిధిలోని మిగతా మహిళా వీఓఏల పట్ల కూడా నాగరాజు ఎప్పుడు ఇలాగే దురుసుగా ప్రవర్తిస్తూ వేధింపులకు




గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో తాడిచర్ల క్లస్టర్‌లోనూ వీఓఏ పద్మను ఇలాగే వేధించడంతో ఇతనిని జిల్లాకు బదిలీ చేసినా ప్రవర్తన మారలేదని మండిపడ్డారు. మహిళలపై దౌర్జన్యానికి దిగుతున్న సీసీ నాగరాజును వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

## విద్యా రంగంలో కార్పొరేటీకరణను అడ్డుకోవాలి- విద్యా పరిరక్షణ కమిటీ

మల్హర్, జూన్ 02 విజన్ ఆంధ్ర : విద్యా రంగంలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణను వ్యతిరేకిస్తూ, పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవాలని విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా నాయకులు టి. సుదర్శనం పిలుపునిచ్చారు. మంగళవారం మల్హర్ మండలంలోని వల్లెంకుంట ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం సుదర్శనం మాట్లాడుతూ.. ఈ ధర్నాను విద్యాభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు నాయక్, సమ్మయ్య, ప్రకాష్, కవిత, నర్మద, పుష్పలత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ శ్రీకళ, వంట కార్మికులు రాజేశ్వరి, సదవలి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడంగల్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

### బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

కొడంగల్,జూన్ 02(విజన్ ఆంధ్ర ):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొడంగల్ లో ఘనంగా జరిగాయి. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.కొడంగల్ పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో మంగళవారం మున్సిపల్ కౌన్సిలర్ ఆర్. వాణి శ్రీ మధుయాదవ్ బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్యాగల మీద ఏర్పడిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కేసీఆర్ వల్లే సాధ్యమైందని అన్నారు.అనంతరం స్వీట్స్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.